RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 154 పేజీలు - 08 శుక్రవారం 01 మే 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## కవిత పార్టీ పేరు తెలంగాణ రక్షణ సేన

- ఆమోదించిన కేంద్ర ఎన్నికల సంఘం
- టీఆర్ఎస్ రాసిపెట్టి ఉందంటూ కవిత పోస్ట్


2లో

## తెలుగు రాష్ట్రాలకు చల్లటి కబురు

- తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకు ద్రోణి
- తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం


2లో



## రాష్ట్రంలో పెరుగుతున్న ఎండల తీవ్రత

- భారీగా పెరిగిన విద్యుత్ డిమాండ్
- అధికారులతో సమీక్షించిన డిప్యూటి సిఎం భట్టి
- కరెంట్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తరాదని ఆదేశం

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 30:** రాష్ట్రంలో ఎండల తీవ్రత దృష్ట్యా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను తట్టుకుని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిరంతరాయంగా కరెంట్ సరఫరా చేయడమే ప్రభుత్వ మిగతా2లో...

## జవాబుదారీతనం పెంచేందుకే సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్ విధానం

- విద్యార్థులకు సకాలంలో పాఠ్య సామగ్రి అందాలి
- వస్తువుల నాణ్యత విషయంలో రాజీపడొద్దు
- ప్రతి విద్యార్థి నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలి
- సంక్షేమ శాఖలపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 30:** విద్యార్థులకు అవసరమైన సామగ్రి అంతా సకాలంలో అందేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. దుస్తులు, నోటు పుస్తకాలు, ఇతర సామగ్రి సకాలంలో అందితే విద్యార్థులు చదువుపై పూర్తి స్థాయిలో శ్రద్ధ చూపుతారని సీఎం అన్నారు. విద్యా శాఖతో పాటు బీసీ, మైనారిటీ, గిరిజన సంక్షేమ శాఖలు, ఎస్సీ డెవలప్‌మెంట్ శాఖల పరిధిలోని విద్యా సంస్థల్లోని విద్యార్థులకు అందజేసే సామగ్రి సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్‌పై ముఖ్యమంత్రి గురువారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. గతంలో ఏ శాఖకు ఆ శాఖ ప్రొక్యూర్‌మెంట్, సరఫరా చేపట్టడంతో ఏకరూపత లోపించడంతో పాటు అనేక అక్రమాలు చోటుచేసుకునేవని... వాటిని అరికట్టేందుకు సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్ విధానాన్ని తీసుకువచ్చామని సీఎం మిగతా2లో...



## త్వరలో ట్రైబల్ వర్సిటి క్యాంపస్ నిర్మాణం

- రూ.7,823 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలు
- ప్రధాని పర్యటనపై కిషన్ రెడ్డి వెల్లడి

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 30:** సమ్మక్క- సారలమ్మ ట్రైబల్ యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. మే 10న హైదరాబాద్ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ.. మిగతా2లో...

## యువ పోలీసుల చేతుల్లోనే పోలీస్ శాఖ ప్రతిష్ట

- ఫ్రెండ్లీ పోలీసింగ్ ప్రస్తుతం అత్యావశ్యకం
- వీడ్కోలు సన్మానంలో డిజిపి శివధర్ రెడ్డి
- కొత్త డిజిపి సివి ఆనంద్‌కు అభినందనలు



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 30 :** రాష్ట్ర డీజీపీ బి. శివధర్‌రెడ్డికి తెలంగాణ పోలీస్ అకాడమీలో ఘనమైన వీడ్కోలు లభించింది. గురువారం ఆయన రిటైర్డ్ అవుతున్న సందర్భంగా పోలీస్ అధికారులు ఆయనకు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా శివధర్ రెడ్డి మాట్లాడుతూ..32 ఏళ్ల సుదీర్ఘకాలంలో ఎన్నో అనుభవాలు, అనుభూతులు మిగిలాయన్నారు. వృత్తిలో భాగంగా పలు సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. మిగతా2లో...

## ఏపీ పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదల

● 85.25 శాతం ఉత్తీర్ణత నమోదు ● 87.90 శాతం ఉత్తీర్ణతతో బాలిలు టాప్ ● 96.07శాతంతో పార్వతీపురం మన్యం జిల్లా ఫస్ట్ ● ఫలితాలు విడుదల చేసిన మంత్రి లోకేశ్




**తొలి అక్షరం/అమరావతి,ఏప్రిల్ 30:** ఏపీ పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదల య్యాయి. గురువారం ఉదయం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఫలితా లను ప్రకటించారు. టెన్త్ ఫలితాల్లో 85.25 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గత ఏడాది 81.14 శాతం ఉత్తీర్ణతతో పోలిస్తే ఈసారి మెరుగైన ఫలితాలు వచ్చాయి. టెన్త్ ఫలితాల్లో బాలికలు ముందంజలో ఉన్నారు. బాలికలు 87.90 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలురు 82.68 శాతం ఉత్తీర్ణత పొందారు. ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం పెరిగింది. 72.8 నుంచి 78.39కి ఉత్తీర్ణత శాతం మిగతా2లో...

## సలహాదారుగా విహెచ్ నియామకం


2లో

## హైదరాబాద్ పోలీసుల 'వ్యూహం'.. దేశానికే దిక్సూచి


● ఢిల్లీని కదిలించిన ఆపరేషన్ ఆక్టోపస్ ఉన్నత స్థాయి సమీక్షకు దారితీసిన పోలీసుల తెగువ 'మ్యూల్' ఖాతాల వేటకు జాతీయ కార్యాచరణ ● రంగంలోకి ఐ4సీ, సీబీఐ, ఆర్బీఐ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఏప్రిల్30 :** నగరం లో తమ పంజా విసురుతున్న సైబర్ నేరగాళ్ల అక్రమ సామ్రాజ్యాన్ని కూకటివేళ్లతో పెకిలించేం దుకు హైదరాబాద్ పోలీసులు ఎక్కుపెట్టిన 'ఆపరేషన్ ఆక్టోపస్' అస్త్రం ఇప్పుడు దేశవ్యాప్త సమరానికి దిక్సూచిగా మారింది. 32 మంది బ్యాంక్ అధికారులను నగర సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. నగర పోలీస్ యంత్రాంగం ప్రదర్శించిన అసమాన తెగువ, వ్యూహాత్మక చొరవ దేశ రాజధాని ఢిల్లీని కదిలించడమే కాక, కేంద్ర ప్రభుత్వం అత్యున్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించేలా ప్రేరేపించింది. డిజిటల్ ఆర్థిక మోసాల్లో కీలకమైన 'మ్యూల్' ఖాతాల అక్రమ చలామణీని ఛేదించడంలో హైదరాబాద్ పోలీసులు సాధిం చిన అద్భుత విజయాలను కేంద్ర ఆర్థిక సేవల విభాగం (డీఎఫ్ఎస్) ఒక ఆదర్శ నమూనాగా తీసుకుంది. ఈ నేపథ్యంలోనే కేంద్ర ఆర్థిక సేవల విభాగం కార్యదర్శి నేతత్వంలో ఢిల్లీలో గురువారం జరిగిన కీలక సమావేశం.. సైబర్ నేరాల నియంత్రణలో ఒక నవశకానికి నాంది పలికింది. హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ పాల్గొన్నారు. ముఖ్యంగా అమాయకుల పేరిట తెరిచే మ్యూల్ ఖాతాలను మిగతా2లో...

## 20పైగా అంశాలకు కేబినేట్ ఆమోదం

- ఢిల్లీలో రూ.124.50 కోట్లతో కొత్త ఏపీ భవన్ నిర్మాణం
- క్వాంటం వ్యాలీ ట్విన్ టవర్ల నిర్మాణానికి రూ.1,208 కోట్లు
- మార్క్‌ఫెడ్‌కు రూ.1800 కోట్ల రుణం పొందేందుకు గ్యారెంటీ
- ల్యాండ్ పూలింగ్ స్కీమ్ నిబంధనల్లో సవరణ



2లో

## శ్రామిక వర్గానికి ఎప్పుడూ అండగా ఉన్నాం

●కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నాం

●మేడు శుభాకాంక్షలు తెలిపిన సిఎం రేవంత్



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 30:** మేడే సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి కార్మిక వర్గానికి ప్రత్యేకంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వ పాలనలో కార్మిక వర్గ స్ఫూర్తితో ముందుకు వెళుతున్నట్టు పేర్కొన్నారు. తమ ప్రభుత్వ పాలనలో కార్మికులకు సముచిత గౌరవం లభిస్తుందని స్పష్టం చేశారు. శ్రామికులే తమ ప్రభుత్వ అభివృద్ధిలో అసలైన భాగస్వామ్యులని... రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే నూతన పారిశ్రామిక విధానం శ్రామికుల అభ్యున్నతికి దోహదపడుతుందని చెప్పారు. మిగతా2లో...

# తెలుగు రాష్ట్రాలకు చల్లటి కబురు

**తొలి అక్షరం/హైదరాబాద్/అమరావతి,ఏప్రిల్ 30 :** తెలుగు రాష్ట్రాల్లో ఎండలు దంచికొడుతున్న నేపథ్యంలో వాతావరణ శాఖ ఉపశమనం కలిగించే వార్త చెప్పింది. ద్రోణి ప్రభావంతో అటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వచ్చే మూడు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈదురు గాలులు సహా పిడుగులతో కూడిన జల్లులు కురుస్తాయని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. అమరావతి వాతావరణ కేంద్రం ప్రకారం.. దక్షిణ అంతర్గత కర్ణాటక నుంచి తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ. ఎత్తులో ద్రోణి విస్తరించి ఉంది. ఫలితంగా.. ఏపీలోని దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో మూడు రోజుల పాటు అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశముంది. గురువారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా పిడుగులతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే ఛాన్స్ ఉంది. ఈ నేపథ్యంలో గంటకు 50- 60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశ ముంది. శుక్ర, శనివారాల్లో పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవడం సహా గంటకు సుమారు 40 - 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే ఛాన్స్ ఉంది. ఈ నేపథ్యంలో వేడి, తేమ సహా అసౌకర్యమైన వాతావరణ పరిస్థితులు ఏర్పడనున్నట్టు సమాచారం. హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకా రం.. ద్రోణి/వాయు అస్థిరత ఇప్పుడు దక్షిణ అంతర్గత కర్ణాటక నుంచి తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ. ఎత్తులో విస్తరించి ఉంది. అంతర్గత మహారాష్ట్ర సహా దానిని ఆనుకుని ఉన్న తెలంగాణపై సముద్ర మట్టానికి 3.1 కి.మీ. ఎత్తులో ఒక ప్రతిచక్రవాత వలయం ఏర్పడింది. దీంతో రానున్న మూడు రోజుల్లో కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాష్ట్రంలో రానున్న మూడు రోజులలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు దాదాపు ఇదే స్థాయిలో కొనసాగే అవకాశం ఉంది.ఇదిలావుంటే తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. హైదరాబాద్, వరంగల్, ఆదిలాబాద్, విశాఖ, విజయవాడ, నెల్లూరు వంటి ప్రాంతాల్లో ఎండలు దంచికొడుతున్నాయి. తెలంగాణలో వడదెబ్బ మృతుల సంఖ్య పెరిగిపోతోంది. పగలంతా ఎండ కొడుతుండగా.. సాయంత్రం మాత్రం అక్కడక్కడా వర్షాలు కురుస్తున్నాయి. మరోవైపు గురు, శుక్రవారాల్లో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతోంది. ఏపీలోనూ పిడుగులతో కూడిన వర్షాలు కురిసే సూచనలు కనిపిస్తున్నాయని అధికారులు తెలిపారు.

# జవాబుదారీతనం పెంచేందుకే సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్ విధానం


(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో దుస్తులు, నోటు పుస్తకాలు, ట్రంక్ పెట్టెలు, ఇతర సామగ్రి సరఫరాకు సంబంధించి ఏ శాఖకు ఆ శాఖ చేపట్టడంతో అవకతవకలకు ఆస్కారం ఉండేదన్నారు. అటువంటి అవకతవకలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని సీఎం స్పష్టం చేశారు. సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్ విధానంతో జవాబుదారీతనం పెరుగుతుందని సీఎం అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చేందుకు ప్రయత్నం చేస్తుందని... సరఫరాదారుల ప్రయోజనాలు కాపాడేందుకు కాదన్నారు. విద్యార్థులకు అందజేసే నోటు పుస్తకాలు, ట్రంక్ పె÷-టటెలు, ప్లేట్లు, గ్లాసులు, ట్రాక్ షూట్లు, బెడ్ షీట్లు, స్కూల్ బ్యాగ్లు, ఐడీ కార్డులు, యూనిఫాంలు అన్నీ నాణ్యమైనవే ఉండాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాణ్యతతో పాటు సకాలంలో అందడంపైనా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. జూన్ 15 నాటికి విద్యార్థులకు అవసరమైన సామగ్రి అంతా అందాలని, అలా అందగానే సరఫరాదారులకు చెల్లింపులు పూర్తి చేస్తామని సీఎం తెలిపారు. విద్యార్థులకు అందజేసే వస్తువులకు సంబంధించి మండల స్థాయిలో ఒక నోడల్ అధికారిని నియమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. అక్కడి నుంచి క్షేత్ర స్థాయిలో గ్రామాల్లోని పాఠశాలలు, హాస్టళ్లకు వస్తువులు సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని, సరఫరాకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు తీయించాలన్నారు. ప్రతి విద్యార్థికి వారికి అవసరమైన సామగ్రి అంతా అందిందా లేదా అనే దానిని చెక్ చేసుకోవాలని సీఎం ఆదేశించారు. నోటు పుస్తకాలు, యూనిఫాం, ఇతర సామగ్రి క్వాలిటీ... వాటిని అందుకున్న తర్వాత వారి భావాలను తెలియజేసేం దుకు విద్యార్థుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని సీఎం సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, విద్యాశాఖల మధ్య సమన్వయానికి ఒక కమిటీని నియమించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి షఫీఉల్లా, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బాల మాయా దేవి, సెర్ప్ సీఈవో దివ్య, ఉన్నత విద్యా శాఖ కమిష నర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి సంతోష్, బిసి కార్యదర్శి బి.సైదులు పాల్గొన్నారు.

# అక్రిడేషన్ కార్డులను అందచేసిన పొంగులేటి

## అర్హులందరికీ అందచేస్తామని ప్రకటన

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 30 :** జర్నలిస్టులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కొత్త అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ ఎట్టకేలకు ప్రారంభమైంది. గురువారం హైదరాబాద్ హిమాయత్ నగర్‌లోని స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జర్నలిస్టులకు ఈ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు అందజేస్తామని, ఇందులో ప్రభుత్వానికి ఎలాంటి రెండో ఆలోచన లేదని స్పష్టం చేశారు. ఒకవేళ కార్డు పొందిన తర్వాత ఎవరైనా సంస్థ మారితే, ఆ సమాచారాన్ని అధికారులకు తెలియజేస్తే వారి




కార్డులను తొలగించబోమని భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో అక్రిడిటేషన్ల సంఖ్య 32 వేల నుండి 35 వేల మధ్య ఉండేదని, తమ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జీవోల వల్ల సుమారు 46 వేల మందికి లబ్ది చేకూరుతుందని తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర స్థాయి కార్డుల్లో 2500 మందికి క్లియరెన్స్ ఇచ్చామని, జిల్లా స్థాయి కార్డుల మంజూరుపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. రాబోయే 15 రోజుల్లో అర్హులందరికీ కార్డుల మంజూరు పూర్తి చేస్తామని మంత్రి ప్రకటించారు. కొత్త దరఖాస్తులకు ఒక గడువు నిర్ణయించాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు. ఖచ్చితమైన సంఖ్య తెలిస్తే, దాని ఆధారంగా జర్నలిస్టుల కోసం మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు తీసుకుంటుందని పేర్కొన్నారు. పాత కార్డుల గడువు ముగియడంతో, యుద్ధ ప్రాతిపదికన కొత్త కార్డుల జారీని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు.

# హైదరాబాద్ పోలీసుల 'వ్యూహం'.. దేశానికే దిక్సూచి

(మొదటి పేజీ తరువాయి)

నేరగాళ్లు ఎలా వినియోగించు కుంటున్నారో పక్కా ఆధారాలతో సహా బహిర్గతం చేయడంతో కేంద్రం అప్రమత్తమైంది. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ అందించిన క్షేత్రస్థాయి నివేదికల ఆధారంగా ఐ4సీ, సీబీఐ, ఆర్బీఐ వంటి అగ్రశ్రేణి సంస్థలతో పాటు వివిధ బ్యాంకుల ఉన్నతాధి కారులతో కేంద్రం ప్రత్యేక సమీక్ష నిర్వహిం చింది. ఈ భేటీలో హైదరాబాద్ పోలీసుల పనితీరును ప్రత్యేకంగా కొనియాడడమే కాకుండా, ఇక్కడి విజయవంతమైన మోడల్‌ను దేశమంతటా అమలు చేయాలని నిర్ణయించింది. నేరగాళ్ల వేటలో మరింత వేగం పెంచేందుకు 'మ్యూల్ హంటర్. ఏఐ' అనే కృత్రిమ మేధస్సు సాధనాన్ని తక్షణమే వినియో గంలోకి తీసుకు రావాలని ఆర్బీఐ బ్యాంకులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. సమన్వయ లోపం లేకుండా పోలీసులు, బ్యాంకులు రియల్ టైం డేటాను పంచుకో వాలని, ఎస్ఎల్‌బీసీల ద్వారా ప్రజల్లో విస్తృత అవగా హన కల్పించాలని ఈ సమావేశం దిశానిర్దేశం చేసింది.

హైదరాబాద్ పోలీస్ యంత్రాంగం ప్రదర్శించిన ఈ కార్యదక్షత మిగిలిన రాష్ట్రాలకు స్ఫూర్తిదాయ కమని కేంద్ర అధికారులు అభిప్రాయ పడ్డారు.

వెరసి, హైదరాబాద్ పోలీసుల అలుపెరగని పోరాటం ఇప్పుడు దేశవ్యాప్త సైబర్ భద్రతకు ఒక కొత్త మార్గదర్శిగా నిలు స్తూ, మోసగాళ్ల ఆట కట్టించేందుకు యావత్ యంత్రాంగాన్ని సన్నద్ధం చేసింది.

# 20పైగా అంశాలకు కేబినెట్ ఆమోదం

**తొలి అక్షరం/అమరావతి,ఏప్రిల్ 30:** ఉద్యోగ, మౌలిక వసతులు, వ్యవసాయం, పట్టణాభివృద్ధి, పెట్టుబడుల వంటి అంశాలపై క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన దాదాపు మూడున్నర గంటలపాటు సమావేశమైన మంత్రివర్గం.. దాదాపు 20కిపైగా అజెండా అంశాలకు ఆమోదం తెలిపింది. అనంతరం మంత్రి పయ్యావుల కేశవ్.. క్యాబినెట్ నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు. దిల్లీలో 11.5 ఎకరాల్లో రూ.124.50 కోట్లతో కొత్త ఏపీ భవన్ నిర్మాణానికి మంత్రివర్గం పచ్చజెండా ఊపిందన్నారు. మున్సిపాలిటీలకు చెందిన ఆస్తుల లీజ్ రెన్యువల్, అద్దె నిర్ణయ విధానాల సవరణలకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థల్లో మ్యుటేషన్ ఛార్జీలను ఒకే విధంగా అమలు చేసే చట్టసవరణ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. దిల్లీలోని ఏపీ భవన్‌లో అడ్వకేట్స్ ఆన్ రికార్డ్ కార్యాలయంలో ఆఫీస్ మేనేజర్ పోస్టును సెక్షన్ ఆఫీసర్‌గా అప్‌గ్రేడ్ చేసే ప్రతిపాదనకు ఆమోద ముద్ర వేసింది. రామాయపట్నంలో నిర్మిస్తున్న గ్రీన్‌ఫీల్డ్ పోర్ట్ ప్రాజెక్టు నిర్మాణ పనులకు రూ.354 కోట్ల మేర పాలనా అనుమతులకు అంగీకారం తెలిపింది. ఏపీ మార్క్‌ఫెడ్‌కు రూ.1800 కోట్ల రుణం పొందేందుకు ప్రభుత్వ గ్యారంటీ ఇచ్చే ప్రతిపాదనకు ఆమోద ముద్ర వేసింది. అమరావతిలో క్వాంటం వ్యాలీ ట్విన్ టవర్ల నిర్మాణానికి రూ.1,208 కోట్ల వ్యయానికి అంగీకారం తెలిపింది. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ 2000 బ్యాచ్‌కు చెందిన 385 మంది కానిస్టేబుళ్లను హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతికి పచ్చజెండా ఊపింది. హైకోర్టు, జిల్లా న్యాయస్థానాల్లో 21 కొత్త పోస్టులు సృష్టించేందుకు అంగీకారం తెలిపింది.

రూ.2,540 కోట్లతో అమరావతిలో పలు అభివృద్ధి పనులు చేపట్టాలని కేబినెట్ నిర్ణయించింది. కృష్ణానది ఫ్లడ్ ప్రొటెక్షన్ పనులతో పాటు అమరావతిలోని సచివాలయం గ్లాస్ క్లాడింగ్ పనులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ల్యాండ్ పూలింగ్ స్కీమ్ నిబంధనల్లో సవరణలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. పోలవరం ప్రాజెక్ట్ బాధితులకు గృహ యూనిట్ ఖర్చు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అసెంబ్లీ పరిసరాల్లో సివిల్ వర్క్స్ కోసం రూ.798 కోట్ల ప్రణాళికతో పాటు ఉండవల్లి జోన్‌లో మౌలిక వసతుల కోసం రూ.580 కోట్ల ప్రణాళికకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది.

# శ్రామిక వర్గానికి ఎప్పుడూ అండగా ఉన్నాం

(మొదటి పేజీ తరువాయి)

కార్మికుల శ్రేయస్సు, సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందన్నారు. మే డే స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే అసంఘటిత రంగంలో పని చేస్తున్న గిగ్ వర్కర్ల కోసం రూ. 5 లక్షల ప్రమాద బీమా అమలు చేశామన్నారు. తెలంగాణ గిగ్, ఎ÷-లాట్ ఫాం వర్కర్స్ సంక్షేమ బిల్లు తీసుకువచ్చినట్టు తెలిపారు. కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ద్వారా లక్షలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తున్నదని సీఎం పేర్కొన్నారు. ఏళ్ల తరబడి ప్రభుత్వ శాఖల్లో పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాలను భర్తీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ దేశానికే తలమానికంగా ఉన్న సింగరేణి కార్మికులకు, దసరా, దీపావళి పండుగలకు ముందే బోనస్ చెల్లించడం జరిగిందన్నారు. సింగరేణి చరిత్రలో తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకు రూ. 5 వేలు చొప్పున బోనస్ ఇచ్చినట్టు గుర్తు చేశారు. దాంతోపాటు, పలు బ్యాంకుల సహకారంతో కార్మికులకు కోటి రూపాయల బీమా సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించినట్టు వివరించారు. గల్ఫ్ దేశాల్లో పని చేసే తెలంగాణ కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. తెలంగాణ కార్మికులు ఆయా దేశాల్లో ఏ కారణంతో మరణించినా.. వారి కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించడం జరుగుతుందన్నారు.

# త్వరలో ట్రైబల్ వర్సిటీ క్యాంపస్ నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

రూ.7,823 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తారని చెప్పారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో కేంద్రమంత్రి ఈమేరకు మీడియాతో మాట్లాడారు. 'హైదరాబాద్‌లో పెట్రోలియం ఉత్పత్తులకు సంబంధించి టెర్మినల్‌ను ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. మహబూబ్‌నగర్‌లో రూ.3,175 కోట్ల విలువైన జాతీయ రహదారి పనులకు వర్చువల్‌గా శ్రీకారం చుట్టనున్నారు. హఫీజ్‌పేట, జోగులాంబ రైల్వేస్టేషన్లను, కాజీపేట- విజయవాడ మధ్య మూడో రైల్వే లైన్‌ను ప్రారంభించనున్నారు. రాష్ట్రంలో రూ.85 వేల కోట్ల రైల్వే ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి. హైదరాబాద్-యాదగిరిగుట్ట ఎంఎంటీఎస్ పనులు ప్రారంభమయ్యాయి. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌ను అభివృద్ధి చేస్తున్నాం. 2030 నాటికి రూ.9 లక్షల కోట్ల విలువైన టెక్స్‌టైల్ ఉత్పత్తులను ఎగుమతి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాం అని కిషన్‌రెడ్డి తెలిపారు.

# ఏపీ పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

పెరిగింది. వాట్సాప్ 'మన మిత్ర' సేవ ద్వారా 9552300009కు మెజేజ్ పంపి ఫలితాలను తెలుసుకోవచ్చు. టెన్త్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు మంత్రి లోకేశ్ అభినందనలు తెలియజేశారు. 'మీ కృషి, అంకితభావం ఫలించాయి. ఫెయిల్ అయిన విద్యార్థులు నిరాశ చెందవద్దు. ఇది ఒక పరీక్ష మాత్రమే. మళ్లీ ధైర్యంగా ప్రయత్నించండి. మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల అభివృద్ధికి పూర్తి మద్దతు ఇస్తుంది' అని లోకేశ్ పేర్కొన్నారు.మొదటి స్థానంలో పార్వతీపురం మన్యం జిల్లా - 96.07శాతం ఉత్తీర్ణత సాధించగా, రెండో స్థానంలో డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ 95.85శాతం ఉత్తీర్ణత సాధించింది. మూడో స్థానంలో విజయనగరం - 91.08శాతం, చివరి స్థానంలో అల్లూరి సీతారామరాజు జిల్లా - 57.12శాతం ఉత్తీర్ణత సాధించాయి. జిల్లాల వారీగా ఉత్తీర్ణత వివరాలు ఇలావున్నాయి. కర్నూలు జిల్లా - 71.08,విశాఖపట్నం - 89.51,గుంటూరు - 88.89,తూర్పు గోదావరి - 88.49, కృష్ణా జిల్లా- 88.06, ఎన్టీఆర్ జిల్లా -87.91,నెల్లూరు - 87.37,అనంతపురం - 77.17, చిత్తూరు- 76.69 శాతం ఉత్తీర్ణత సాధించాయి. మొత్తం హాజరైన విద్యార్థులు - 6,18,131కాగా, ఉత్తీర్ణులైన విద్యార్థులు - 5,26,954 పాసయ్యారు. రీకౌంటింగ్ / రీ-వెరిఫికేషన్: ఫలితాలపై అసంతృప్తి ఉన్న విద్యార్థులు మే 1 నుంచి మే 7వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. రీకౌంటింగ్‌కు సబ్జెక్టుకు రూ.500, రీ-వెరిఫికేషన్‌కు రూ.1,000 ఫీజు చెల్లించాలి. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీని పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించని వారి కోసం మే 25 నుంచి జూన్ 4 వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. అపరాధ రుసుము లేకుండా మే 9 వరకు, రూ.50 అపరాధ రుసుముతో మే 10 నుంచి మే 25 వరకు పరీక్ష ఫీజు చెల్లించవచ్చు. సబ్జెక్టు వారీగా మార్కుల మెమోలు నాలుగు రోజుల్లో అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని అధికారులు తెలిపారు.

# సలహాదారుగా విహెచ్ నియామకం

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 30:**

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావును రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమించింది. క్యాబి నెట్ హోదా కల్పించి, వీహెచ్‌ను సలహాదారుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు డీజీపీగా పదవీ విరమణ చేసిన బత్తుల శివధర్‌రెడ్డిని ప్రభుత్వం రాష్ట్ర భద్రతా సలహాదారుగా నియమించింది.

# రాష్ట్రంలో పెరుగుతున్న ఎండల తీవ్రత

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా పెరుగుతున్న విద్యుత్తు డిమాండ్ నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రజాభవన్‌లో విద్యుత్ సరఫరా పై ఇంధన శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.రాష్ట్రంలో భానుడి భగభగలకు తోడు ఇళ్లు, కార్యాలయాల్లో ఏసీలు, కూలర్ల వాడకం విపరీతంగా పెరిగిందని అధికారులు మంత్రికి వివరించారు. దీనికి వ్యవసాయ అవసరాలు కూడా తోడవడంతో గ్రిడ్‌పై ఒత్తిడి పెరుగుతోందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా విద్యుత్ మార్కెట్‌పై ఒత్తిడి ఉన్నప్పటికీ, రాష్ట్ర అవసరాలకు ఏమాత్రం లోటు రాకుండా పవర్ ఎక్స్ఛేంజీల ద్వారా అదనపు విద్యుత్ కొనుగోళ్లు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఆసుపత్రులు, తాగునీటి సరఫరా పథకాలు మరియు అత్యవసర సేవలకు విద్యుత్ అంతరాయం కలగకుండా నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, జల విద్యుత్ ఉత్పత్తిని సమర్థంగా నిర్వహించాలని సూచించారు. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున, అన్ని విద్యుత్ సంస్థలు సమన్వయంతో పనిచేస్తూ ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని వివరించారు. రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ స్థిరంగా ఉందని, ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు తగిన ఏర్పాట్లు చేశామని అధికారులు మంత్రికి హామీ ఇచ్చారు. పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని, అన్ని వర్గాల వినియోగదారులకు నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరాను కొనసాగించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ అగ్ర ప్రాధాన్యమని స్పష్టం చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, క్షేత్రస్థాయి సిబ్బందిని నిరంతరం అప్రమత్తంగా ఉంచాలని ఆదేశించారు.

# కవిత పార్టీ పేరు తెలంగాణ రక్షణ సేన

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 30:** 'తెలంగాణ రక్షణ సేన' పేరును కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదించింది. ఆమె పెట్టుకున్న పేర్ల ఆధారంగా ఈ పేరును ఖరారు చేసింది. దీనిపై కవిత హర్షం వ్యక్తం చేశారు. 'ఈసీ నిబంధనలకు అనుగుణంగా జనవరిలో మొత్తం ఐదు పేర్లతో దరఖాస్తు చేసుకున్నాం. మూడో ప్రాధాన్యంగా ఇచ్చిన పేరును ఈసీ ఆమోదించింది. టీఆర్ఎస్.. నాకు రాసిపెట్టి ఉందేమో! రెండు దశాబ్దాలుగా తెలంగాణ సాంస్కృతిక పరిరక్షణ, పునరుజ్జీవం కోసం చేస్తున్న కృషిని కొనసాగిస్తా. రాష్ట్ర అస్తిత్వ పరిరక్షణెళి ధ్యేయంగా అంకితభావంతో పనిచేస్తా' అని కవిత 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. ఈ నెల 25న కవిత ప్రకటించిన రాజకీయ పార్టీ 'టీఆర్ఎస్'కు కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదముద్ర వేసిన విషయం తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర సేన బదులు 'తెలంగాణ రక్షణ సేన' పేరును ఆమోదించింది. టీఆర్ఎస్ పార్టీకి అనుమతిస్తూ బంజారాహిల్స్‌లోని కవిత నివాసంలో ఎన్నికల సంఘం అధికారులు ఆమెకు లేఖ అందజేశారు. పార్టీ పేరుపై పత్రికల్లో ప్రకటన ఇవ్వాలని కవితకు ఈసీ సూచించింది. అదేవిధంగా కొత్త పార్టీ పేరుపై అభ్యంతరాలుంటే 30 రోజుల్లోపు తమ దృష్టికి తీసుకురావాలని తెలిపింది.

# యువ పోలీసుల చేతుల్లోనే పోలీస్ శాఖ ప్రతిష్ట

(మొదటి పేజీ తరువాయి)

పోలీసింగ్ విధానంలో నేడు అనేక మార్పులు చోటు చేసుకున్నాయని, యువ పోలీస్ అధికారులు డిపార్ట్‌మెంట్‌కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పోలీస్ విభాగం పీపుల్స్ ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రస్తుత సిటిజన్స్‌కు ఫ్రెండ్లీ పోలీసింగ్ అవసరమన్నారు. సర్వీసులో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాగా, పదవీ విరమణ పొందిన శివధర్ రెడ్డికి నూతన డీజీపీగా నియామకమైన సీవీ ఆనంద్ అభినందనలు తెలిపారు. ఆయన ఉద్యోగ జీవితంలో ఎన్నో సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని పలు సంస్కరణలు తీసుకొచ్చారని ప్రశంసిచారు. తన సూచనలు, సలహాలు తీసుకునేందుకు తాను సిద్ధమేనని సీవీ ఆనంద్ తెలిపారు. 1970, 1980లో పోలీసుల పరిస్థితులు వేరని.. ఇప్పుడు పని చేస్తున్న పోలీస్ సిబ్బంది పరిస్థితులు వేరన్నారు. గతం కంటే ఇప్పుడున్న పోలీసింగ్‌లో చాలా మార్పులు వచ్చాయని అన్నారు. పోలీస్ విభాగం పీపుల్స్ ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రస్తుత సిటిజన్స్‌కు ఫ్రెండ్లీ పోలీసింగ్ అవసరమన్నారు.

# వేసవి కబడ్డీ శిక్షణ శిబిరం

**- ప్రారంభించిన సర్పంచ్ కాసం మాధవి రాజిరెడ్డి**





**తొలి అక్షరం/భూపాలపల్లి ప్రతినిధి:** అందుకు తండ గ్రామంలో జయశంకర్ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో వేసవి కబడ్డీ శిక్షణ శిబిరాన్ని సర్పంచ్ కాసం మాధవి రాజిరెడ్డి ప్రారంభించారుఈ సందర్భంగా సర్పంచ్ కాసం మాధవి రాజిరెడ్డి మాట్లాడుతూ...వేసవి శిక్షణ క్రీడా విద్యార్థుల్లో పట్టుదల సృజనాత్మకమైన శక్తి సహనం శరీర ఆరోగ్యం బలిష్టంగా ఉండి అనారోగ్యాలకు గురి కాకుండా చక్కటి శరీర దారుఢ్యంతో తయారవుతారని మానసిక ఒత్తిడి రాకుండా ఉంటారని చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఆయన పేర్కొన్నారు.జాన్డీర్ భూక్యా రాజు నాయక్ యువ కబడ్డీ క్రీడాకారులు హర్ష,సాయి చరణ్,వేసవి కబడ్డీ శిక్షణ కోచ్,వివేకానంద పబ్లిక్ స్కూల్ పి ఈ టి సంఘ రఘుపతి యాదవ్,బాలలు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# హయగ్రీవ చారి గ్రౌండ్‌లో ఎగ్జిబిషన్

**- ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**






**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** హనుమకొండ హయగ్రీవ చారి గ్రౌండ్ లో ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,స్థానిక కార్పొరేటర్ కోమల కిషన్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యంత అద్భుతంగా సెట్ వేశారని,టైటానిక్ షిప్ వలె పోలిన ఎగ్జిబిషన్ సెట్ ను చూసి ఆశ్చర్యంగా ఉందన్నారు.ఈ ఎగ్జిబిషన్లో జెయింట్ వీల్, స్టాల్స్ ను ఏర్పాట్లు అభినందించారు.వేసవిలో పిల్లలు, పెద్దలు ఆహ్లాదం గా సేద తీరేందుకు అనుగుణంగా ఈ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులను ఈ సందర్భంగా అభినందించారు. కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు,కార్పొరేటర్లు పోతుల శ్రీమాన్,అబూబకర్,కాంగ్రెస్ నాయకులు తోట పవన్,నిర్వాహకులు ఫిరోజ్,అప్రోస్ తదితరులు పాల్గొన్నారు.

# పదిలో టాప్ విద్యార్థులకు సత్కారం



**తొలి అక్షరం/నర్సింహులపేట ఏప్రిల్ 30 :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన పదోవతరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో మండల తెలంగాణ అదర్శ పాఠశాలలో అధిక మార్కులు సాధించిన నందిని, దర్శిని, అనూష విద్యార్థులను గురువారం గ్రామ సర్పంచ్ పెద్దమాముల యాకయ్య , పాఠశాల ప్రిన్సాల్ వెంకట కృష్ణారెడ్డి , విద్యార్థులకు వారి తల్లిదండ్రులు అశోక్ రమేష్ బిచ్చులను మెమోంటో శాలువాలతో సత్కారం చేశారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నతశికరాలను అవరోధికాచాలని సర్పంచ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది కిషోర్, గోవిందరావు, శ్రీను, రఘుపతి, నర్సయ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# పది ఫలితాల్లో సత్తాచాటిన విజయ రత్నాలు







**తొలి అక్షరం /మేడిపల్లి/ఏప్రిల్ 30:** మేడ్చల్ జిల్లా మేడిపల్లి లోని విజయరత్న విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో తమ సత్తా చాటారు. విజయరత్న పాఠశాలలో 300 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరు కాగా 100% ఉత్తీర్ణత సాధించారు. ఇందులో పాఠశాలకు చెందిన అక్షర సాయి, సిరి అనే ఇద్దరు విద్యార్థినిలు 992 మార్కులు సాధించగా, వైష్ణవి, మహాలక్ష్మి ఇద్దరు విద్యార్థినిలు 991 మార్కులు సాధించగా అక్షిత, ధరణి అనే ఇద్దరు విద్యార్థినిలు 50090 మార్కులు సాధించారు. 20 మంది విద్యార్థులు 580 మార్కులకు పైగా, 45 మంది విద్యార్థులు 570 మార్కులకు పైగా,, 36 మంది విద్యార్థులు 560 మార్కులకు పైగా, 24 మంది విద్యార్థులు 550, మార్కులకు పైగా, 26 మంది విద్యార్థులు 540 ఆ పైన మార్కులు సాధించారని పాఠశాల డైరెక్టర్లు తెలిపారు. 300 మంది విద్యార్థుల్లో 253 మంది విద్యార్థులు 500 ఆపైన మార్కులు సాధించడం తమ పాఠశాల ఘనత అని వారు తెలిపారు. గురువారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తల్లిదండ్రుల సహకారం ఉపాధ్యాయుల అంకితభావంతో పనిచేయడం ద్వారానే ఇటువంటి ఉత్తమ ఫలితాలు సాధించామని రానున్న రోజుల్లో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించి విద్యార్థుల భవితకు బంగారు బాటలు వేయడానికి కృషి చేస్తామని పాఠశాల డైరెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, విజయ సేనా రెడ్డి, నరేంద్రనాథ్, నర్సింహారావు తెలిపారు.

# ఉత్తమ ర్యాంకులు సాధించిన శ్రీ చైతన్య విద్యార్థులు






**తొలి అక్షరం/మేడిపల్లి/ ఏప్రిల్ 30:** మేడ్చల్ జిల్లా బోడుప్పల్ పరిధిలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించి ఆదర్శంగా నిలిచారు. బుధవారం వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో శ్రీ చైతన్య పాఠశాల 100% ఉత్తీర్ణత సాధించడంతోపాటు 50090 ఆ పైన మార్కులను సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకులు అందుకున్నారు. ఈ నేపథ్యంలో గురువారం ఏర్పాటు చేసిన అభినందన సభలో పాల్గొన్న ప్రిన్సిపల్ సామ అశోక్ రెడ్డి ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించి వారి కటోర శ్రమను మేధో శక్తిని అభినందించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థి 591 రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించగా, ఏడుగురు విద్యార్థులు 580కి పైగా మార్కులు సాధించారని, 16 మంది విద్యార్థులు 570కి ఆపై మార్కులు, 25 మంది విద్యార్థులు560కి పైగా మార్కులు, 28 మంది విద్యార్థులు550కి పైగా మార్కులు సాధించారని తెలిపారు. 540కి పైగా మార్కులను 25 మంది విద్యార్థులు సాధించారని, పాఠశాల మొత్తంలో 177 మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులు సాధించి తమ సత్తా చాటారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైస్ ప్రిన్సిపల్ శోభారాణి, డైరెక్టర్ సాయిఅభిషేక్ రెడ్డి విద్యార్థులను అభినందించారు.

# కేసముద్రంలో శుభవివాహ వేడుక ఘనంగా నూతన దంపతులకు నాయకుల ఆశీస్సుల వర్షం

**సంతోష్ నగర్ కాలనీకి చెందిన నందిని-భరత్ వివాహం హరిహర గార్డెన్‌లో వైభవంగా**

**రాజకీయ, సామాజిక నాయకుల సమక్షంలో ఉత్సాహభరితంగా సాగిన వేడుక**

**పట్టు వస్త్రాల బహుకరణ, అక్షింతలతో ఆశీర్వాదాల వెల్లువ**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఏప్రిల్ 30:** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో మరో శుభవేళ వెలుగొందింది. సంతోష్ నగర్ కాలనీకి చెందిన సిపిఎల్ఎంఎల్ నాయకులు శివారపు మమతశ్రీధర్ దంపతుల కుమార్తె నందిని వివాహం వరుడు భరత్‌తో అంగరంగ వైభవంగా జరిగింది. కేసముద్రం మున్సిపాలిటీలోని హరిహర గార్డెన్ ఈ శుభవివాహ వేడుకకు వేదికగా నిలిచి, ఆ ప్రాంగణం ఆనందం, ఆనందోత్సాహాలతో కళకళలాడింది.పారంపర్య సంప్రదాయాల నడుమ జరిగిన ఈ వివాహ మహోత్సవానికి ప్రాంతీయ రాజకీయ, సామాజిక రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరై వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. నాయకులు మర్రి రంగారావు, నీలం దుర్గేష్, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్, గుగులోత్ వీరు నాయక్ తదితరులు తమ కుటుంబ సభ్యులతో కలిసి విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నూతన దంపతులు నిండు నూరేళ్లు సుఖశాంతులతో, ఐశ్వర్యంతో దాంపత్య జీవితం కొనసాగించాలని, వారి జీవితంలో ఆనందం, అభివృద్ధి ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. దేవుని అనుగ్రహం ఎల్లప్పుడూ వారిపై ఉండాలని కోరుతూ హృదయపూర్వకంగా ఆశీస్సులు అందజేశారు.అనంతరం వధూవరులకు పట్టు వస్త్రాలు బహుకరించి, అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను మరింత శోభాయమానంగా మార్చారు. సంగీతం, సాంప్రదాయ వాతావరణం మధ్య నవదంపతుల ఆనందం చూసి ప్రతి ఒక్కరూ హర్షం వ్యక్తం చేశారు.ఈ వివాహ వేడుకలో కనిపించిన ఐక్యత, ఆత్మీయత, సామాజిక బంధాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రాంతీయ నాయకులు ప్రజలతో కలిసిమెలిసి పాల్గొనడం ద్వారా సామాజిక అనుబంధాలు మరింత బలపడినట్టు కనిపించింది.మొత్తానికి, కేసముద్రం మున్సిపాలిటీలో జరిగిన ఈ నందిని-భరత్ వివాహ వేడుక ఆనందభరిత వాతావరణంలో ఘనంగా ముగిసింది. నూతన దంపతులకు అందిన ఆశీస్సులు, శుభాకాంక్షలు వారి భవిష్యత్తు జీవితానికి శుభప్రదంగా నిలవాలని అందరూ ఆకాంక్షించారు.

## పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో

# 'షైన్" విద్యార్థుల ప్రభంజనం

**• విద్యార్థులను అభినందించిన 'షైన్" విద్యా సంస్థల అధినేత మూగల కుమార్ యాదవ్ • 500కు పైగా మార్కులు సాధించి ప్రతిభ చాటిన 362 మంది విద్యార్థులు**



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 'షైన్" విద్యాసంస్థల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో విశేష ప్రతిభ కనబరిచి విజయకేతనం ఎగురవేశారని 'షైన్" విద్యాసంస్థల అధినేత మూగల కుమార్ యాదవ్ తెలిపారు.అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను,వారికి మార్గనిర్దేశం చేసిన అధ్యాపకులను,తల్లిదండ్రులను ఆయన హృదయపూర్వకంగా అభినందించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ...'షైన్" విద్యా సంస్థలు ప్రతి ఏడాది విద్యా ప్రమాణాలను పెంపొందిస్తూ విద్యార్థులకు నాణ్యమైన బోధన అందిస్తున్నాయని పేర్కొన్నారు.క్రమశిక్షణ,ప్రత్యేక శిక్షణ,అనుభవజ్ఞులైన అధ్యాపకుల కృషి,తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ ఘన ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు.పదవ తరగతి ఫలితాల్లో మొత్తం 600 మార్కులకు గాను ఏ. అక్షర 588 మార్కులు సాధించి ప్రతిభ చాటగా,ఎల్. రేవంత్, ఎన్. అఫ్రోజ్ తలా 586 మార్కులు,సమీరా నయీమ్ 585 మార్కులు సాధించారు.అలాగే వెలుదండి సీమ,జి. సంహిత,కే. సుమిత్ తలా 584 మార్కులు,టి. హాసిని,ఏ, ప్రశాంతి, ఏ. సుశాంత్,సీహెచ్. సిరి తలా 583 మార్కులు,వి. జాహ్నవి,మార్క శ్రీదాస్ తలా 582 మార్కులు,ఏ.హర్షిణి 581 మార్కులు,పి. యతీష్,పి.హర్షిత తలా 580 మార్కులు సాధించి సంస్థకు పేరు తెచ్చిపెట్టారు.అలాగే 500కు పైగా మార్కులు 362 మంది విద్యార్థులు సాధించడం విశేషమని ఆయన తెలిపారు.85 శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులు 302 మంది ఉండటం సంస్థ ప్రతిష్టను మరింత పెంచిందన్నారు.ముఖ్యంగా గణితశాస్త్రంలో అధిక సంఖ్యలో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు.విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా పదవ తరగతి చదువుతో పాటు ఐఐటీ ఫౌండేషన్,నీట్ వంటి పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని మూగల కుమార్ యాదవ్ తెలిపారు.ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో కూడా 'షైన్" విద్యాసంస్థల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచినట్లు గుర్తుచేశారు.విద్యార్థులు సాధించిన ఈ విజయాలు మరింత ఉన్నత శిఖరాలకు నాంది కావాలని ఆకాంక్షిస్తూ,భవిష్యత్లోనూ ఇదే జోష్ ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మూగల రమ,షైన్ పబ్లిక్ స్కూల్ ఎర్రగట్టుగుట్ట బ్రాంచ్ కార్యదర్శి జక్కుల శ్రీనివాస్ యాదవ్,ఐఐటీ కో-ఆర్డినేటర్ మూగల రమేష్ యాదవ్,ప్రిన్సిపల్స్ పి.విశాల్,కే.దినేష్,రాజకుమార్, కవిత,ప్రగతిరెడ్డి,సబితా,మానస,కాలేజీ ప్రిన్సిపల్స్ రాజుగౌడ్,పి.శ్రీనివాస్,ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అగ్నికి ఆహుతైన వరి ధాన్యాన్ని సందర్శించిన గ్రామ సర్పంచ్ తోటకూరి శ్రీనివాస్ యాదవ్

**• నష్ట పోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలి**



**పెద్దవంగర ఏప్రిల్ 30( తొలి అక్షరం):** మండలం లోని అవుతపురం గ్రామశీలో గద్దల మైసమ్మ వరి ధాన్యం అగ్నికి ఆహుతీ అవడం జరిగింది విషయాన్ని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ తోటకూరి శ్రీనివాస్ యాదవ్ అక్కడికి వెళ్లి ఆ స్థలాన్ని పరిశీలించి వెంటనే పై అధికారులు అయినటువంటి మండల తహసీల్దార్ తో మాట్లాడడం జరిగింది వెంటనే తహసీల్దార్ స్పందించి ఆర్ఐ లస్కర్ గ్రామ జిపిఓ సందేశాలను జారీ చేయడం జరిగింది కావున వారు ఇద్దరు ఆ సంఘటన స్థలాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరుగాలం కష్టం చేసిన పంట ఇలా కావడం చాలా బాధాకరంగా ఉందని విచారణ వ్యక్తం చేశారు ఎలా జరిగిందో ఎవరు చేశారో గానీ నోటికాడికి వచ్చిన బుక్కను ఇలా నాశనం చేయడం చాలా తప్పు అని బాధపడడం జరిగింది పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి నష్టపోయిన పంటకు ప్రభుత్వం నుండి నష్టపరిహారాన్ని అందించడం మా బాధ్యత అని ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని అందించడం జరిగింది

# మే 5న ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో ఒక్కరోజు నిరాహార దీక్ష

**• జిల్లా ఉద్యోగుల జేఏసీ చైర్మన్ గజ్జల రామ్ కిషన్**




**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** రాష్ట్ర ఉద్యోగ,గెజిటెడ్ అధికారుల ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి పిలుపు మేరకు 05.05.2026 వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో తలపెట్టిన ఒకరోజు నిరాహార దీక్ష విజయవంతం చేయాలని జిల్లా చైర్మన్ గజ్జల రామ్ కిషన్ పిలుపునిచ్చారు.ఇందుకు గాను రాష్ట్ర జేఏసీ పరిశీలకులు దాస్య నాయక్ సమక్షశీలో నిరాహార దీక్ష సన్నాహక సమావేశాన్ని టీఎన్జీవోస్ భవన్ లో జేఏసీ చైర్మన్ గజ్జల రామ్ కిషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సమావేశంలో పాల్గొన్న జెఏసి నాయకులు మాట్లాడుతూ ప్రధానంగా నాలుగు డిమాండ్లను..జూన్ రెండు లోపు పిఆర్సి ని అమలు చేయాలని,పెండింగ్ బిల్లులను ఒకేసారి చెల్లించాలని,హెల్త్ కార్డులను వెంటనే అమలు చేయాలని,సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలి అలాగే 01.04.2004 కు ముందు నోటిఫికేషన్ వెలువడి ప్రస్తుతం సిపిఎస్ లో ఉన్న ఉద్యోగులను వెంటనే ఓ పి ఎస్ లోనికి తీసుకొని రావాలి,వీటితో పాటు మిగతా 64 డిమాండ్ల సాధనకు మే 5వ తేదీన చేపట్టబోయే ఒకరోజు నిరాహార దీక్ష ను విజయవంతం చేయుటకు గాను భాగస్వామ్య పక్షాలు పెద్ద ఎత్తున ఉద్యోగులతో తరలి వచ్చి దీక్షను విజయవంతం చేయాలని కోరారు.ఇంకా ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ ఫణి కుమార్,ట్రెస్సా రాష్ట్ర బాధ్యులు రియాజ్,రాజకుమార్,జేఏసీ నాయకులు టి ఎస్ యు టి ఎఫ్ అధ్యక్షులు టి కుమార్, టి పి టి ఎఫ్ అధ్యక్షులు యు అశోక్, డి టి ఎఫ్ అధ్యక్షులు ఏ గోవిందరావు, పి ఆర్ టి యు టి జి అధ్యక్షులు కే శ్రీనివాస్ రెడ్డి,క్లాస్ 4 అధ్యక్షులు సాంబయ్య,టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి వేణుగోపాల్,కోశాధికారి పాలకుర్తి సదానందం,సిటీ అధ్యక్షులు శశీకెషి రాజేష్ పి ఆర్ టి యు టి జి జనరేట్ సెక్రెటరీ యల్ ఈశ్వర్, టి ఎస్ యు టి ఎఫ్ జనరల్ సెక్రెటరీ సి సుజన్ ప్రసాదరావు, డి టి ఎఫ్ జనరల్ సెక్రెటరీ రాంరెడ్డి, నర్సింహులు పాల్గొన్నారు.

# హన్మకొండలో మూడు రోజుల ఉచిత సంస్కృత భాష శిబిరం నేడు ముగింపు



తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి: సంస్కృత భారతి ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో ఈ నెల 26 నుండి 28 వరకు మూడు రోజులు ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సంస్కృత భాషపై ఆసక్తి ఉన్న వారికి ఉచిత సంస్కృత భాషా ప్రవేశవర్గల శిక్షణ శిబిరం కేఎల్ఎన్ రెడ్డి కాలనీ,హన్మకొండలోని శ్రీ రామకృష్ణ సేవా మందిరంలో ఘనంగా నిర్వహించారు.కేవలం మూడు రోజుల్లోనే సంస్కృతంలో సరళంగా మాట్లాడేలా ప్రత్యేక పద్ధతిలో శిక్షణను ఇచ్చిన సంస్కృత భారతి టీమ్ సభ్యులు అభినందనీయులని,సంస్కృతంలో తర్ఫీదు పొందిన సాధకులు అదృష్టవంతులని,సేవా సమితి అధ్యక్షులు కటంగూరి సత్యనారాయణ రెడ్డి అన్నారు.ఇకనుండి ప్రతి ఆదివారం యోగా,ధ్యానంతో పాటుగా ఇంగ్లీష్,సంస్కృత భాషలో శిక్షణ ఇవ్వబడుటకు కార్యాచరణ ప్రణాళిక తయారు చేస్తున్నామని దాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ శిబిరంలో వరంగల్ సంస్కృత భారతి ప్రతినిధులు ఆనంద్,వరలక్ష్మి,సంపత్ కుమార్,పేట శ్రీనివాస్ దంపతులు,రామానంద సాగర్,రామన్న,కాకతీయ రచయితల వేదిక అవధాని చేకూరి శ్రీరామ్,దాత డాక్టర్ శివ రాణి,సేవా సమితి ప్రధానకార్యదర్శి ప్రభు చైతన్య,యువ విభాగ్ సభ్యులు నరేష్,శ్రీకాంత్ పాల్గొన్నారు.

# జ్ఞాన సూర్యుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అవార్డును అందుకున్న చెలిమల్ల గణేష్

**జ్ఞాన సూర్యుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అవార్డును అందజేసిన మానవ హక్కుల సంఘం**




తొలి అక్షరం/నర్సింహులపేట ఏప్రిల్ 30: నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫౌండర్ ప్రెసిడెంట్ మంగళపల్లి హుస్సేన్ ఆధ్వర్యంలో మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మానవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాల్లో సామాజిక సేవలు, సామాజిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న వ్యక్తులను గుర్తించి వారికి "జ్ఞాన సూర్యుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అవార్డు"ను అందజేసి అత్యున్నత ప్రతిభ పురస్కారంతో సత్కరించారు. ఇందులో భాగంగా నర్సింహులపేట మండల కేంద్రానికి చెందిన చెలిమల్ల గణేష్ గత కొన్ని సంవత్సరాలుగా మండలంలో వివిధ కార్యక్రమాలను చురుకుగా నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై, ప్రతిక్షణం ప్రజా సంక్షేమం కోసం కృషి చేసినందుకు ఆయనను "జ్ఞాన సూర్యుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అవార్డు"తో ఘనంగా సత్కరించారు. వారు మాట్లాడుతూ,సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్న సామాజిక కార్యకర్తలను ప్రోత్సహించడం చాలా ముఖ్యమని,డా. బి.ఆర్.అ ంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ సమానత్వం, న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు .కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ శ్రీనివాస రావు,డి ఎస్ ఎఫ్ ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్, ఎక్సైజ్ అడిషనల్ ఎస్పి రవి కిరణ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుగ్గిళ్ళ పిరయ్య, పొన్నాల యోగేందర్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర బీమా నాయక్, బి సి సంఘం ప్రెసిడెంట్ వేముల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

# పేదల సొంతింటి కల సాకారం

- ఫకీర తండాలో ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశం
- నూతన గృహాన్ని ప్రారంభించిన మండల అధ్యక్షులు జీనుకల రమేష్



తొలి అక్షరం/నర్సింహులపేట, ఏప్రిల్ 30: ఇందిరమ్మ ఇంటితో సొంతింటి కల సాకారం అవుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జీనుకల రమేష్ పేర్కొన్నారు. నర్సింహులపేట మండలంలోని పకీర తండా పరిధిలో నేతావత్ సుగుణ నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో గురువారం పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు అర్హులైన ప్రతి కుటుంభానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఇందిరమ్మ ఇళ్ళు పొందిన లబ్ధిదారులు సకాలంలో నిర్మాణాలు పూర్తిచేయాలని సూచించారు. రాష్ట్రప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళ పథకంపై ప్రత్యేక దృష్టిపెట్టిందన్నారు. సకాలంలో బిల్లులు అందడం వల్లనే పథకానికి మంచి స్పందన లభిస్తుందన్నారు. కార్యక్రమంలో మండల సర్పంచుల పోరం అధ్యక్షుడు బాబురావు మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు దస్రు నాయక్, రవి నాయక్, సర్పంచులు పెద్దమాముల యాకయ్య, పుప్పాల రవీందర్, సోషల్ మీడియా కన్వీనర్ సతీష్ బద్రు తదితరులు పాల్గొన్నారు.

# కాలి నడకన భద్రాచలం చేరుకున్న హనుమాన్ భక్తులు





తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 30: వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పెద్దకోర్పోల్ గ్రామానికి చెందిన హనుమాన్ భక్తులు ఏప్రిల్ 25 తేది సాయంత్రం ఆరు గంటల ముప్పై నిమిషాల కు పెద్దకోర్పోల్ గ్రామం నుండి దక్షిణాది రామ మందిరమైన భద్రాచలం శ్రీ సీతారాముల దైవ దర్శనానికి పాదయాత్ర ప్రారంభించారు. ఈ పాదయాత్రను గురు స్వాములు డాక్టర్ బక్కి శంకర్ స్వాములు జెండా ఊపి హనుమాన్ భక్తులను సాగనంపారు. పాదయాత్ర ద్వారా బయలుదేరిన హనుమాన్ భక్తులు 30 తేదీ గురువారం ఉదయం ఆరు గంటలకు భద్రాచలం గోదావరిలో అడుగు పెట్టి పాదయాత్రను ముగించారు. ఈ సందర్భంగా శోభన్ స్వామి మాట్లాడుతూ ఈ పాదయాత్రలో ఎలాంటి ఆటంకం లేకుండా శ్రీ సీతారాముల లీలతో క్షేమంగా భద్రాచలం చేరుకున్నామని శోభన్ స్వాములు తెలియజేశారు. ఈ పాదయాత్రలో హనుమాన్ భక్తులు శోభన్, వేణు, పూల్ సింగ్, రఘు, చరణ్, రమేష్, శ్రీరామ్, నవీన్ తదితర స్వాములు ఉన్నారు.

# సీనియర్లకు సముచిత గౌరవం... వీ.హనుమంతరావుకు కీలక బాధ్యతలు!

**బీసీ సంక్షేమ శాఖ సలహాదారుడిగా నియామకం పట్ల కాంగ్రెస్ వర్గాల్లో హర్షం**

**సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం సీనియర్ నాయకత్వానికి గుర్తింపు మర్ద హరికృష్ణ**





తొలి అక్షరం/ఇనుగుర్తి ఏప్రిల్ 30: తెలంగాణ ప్రభుత్వం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వీ.హనుమంతరావును బీసీ సంక్షేమ శాఖ సలహాదారుడిగా నియమించడం పట్ల కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా ఇనుగుర్తి కాంగ్రెస్ మండల ఓబీసీ అధ్యక్షుడు మర్ద హరికృష్ణ హర్షం వ్యక్తం చేస్తూ, ఈ నిర్ణయం పార్టీ సీనియర్ల పట్ల ఉన్న గౌరవాన్ని ప్రతిబింబిస్తోందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలియజేస్తూ, సుదీర్ఘ కాలంగా పార్టీకి సేవలందించిన నాయకులకు ఇలాంటి కీలక బాధ్యతలు అప్పగించడం ద్వారా పార్టీ బలపడుతుందని పేర్కొన్నారు. సీనియర్ నాయకత్వాన్ని గౌరవిస్తూ వారికి తగిన గుర్తింపు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ ప్రత్యేకత అని ఆయన అన్నారు.వీ.హనుమంతరావు వంటి అనుభవజ్ఞుడైన నాయకుడికి ఈ బాధ్యతలు అప్పగించడం ద్వారా బీసీ సంక్షేమ రంగంలో మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇది కేవలం ఒక నియామకం మాత్రమే కాకుండా, సీనియర్ నాయకులకు ఇచ్చే గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటూ పార్టీకి సేవలందించిన ప్రతి నాయకుడికి సముచిత స్థానం కల్పిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం ద్వారా కాంగ్రెస్ పార్టీ అంతర్గత ఐక్యత మరింత బలపడుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

# సత్యనారాయణ వ్రతం పూజలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



తొలి అక్షరం/ నెక్కొండ ఏప్రిల్ 30: వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ వాస్తవ్యులు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు -లక్ష్మి దంపతుల కుమార్తె పల్లవి -ఆశిష్ రెడ్డి లు గోదావరిఖని లో సత్యనారాయణ వ్రతం పూజ నిర్వహించగా, కార్యక్రమనికి హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియచేసిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి,ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు,కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, రామాలయం కమిటీ డైరెక్టర్ గుంటుపల్లి ప్రభాకర్ రావు, వజ్రాల శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్



తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 30: ఫరూక్ నగర్ మండలం, గిరాయ గుట్ట తండా గ్రామ పంచాయతీ లో సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్ గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం లో భాగముగా గ్రామ పంచాయతీ లోని ప్రతి అమ్మాయిల పెళ్లి లకు "" సర్పంచ్ ఆర్థిక సహాయ కళ్యాణ చేయూత అనే పథకం పేరుతో తన సొంత నిధులతో రూపాయలు 5016 /అక్షరాల ఐదువేల పదహారు రూపాయల ఇస్తానని ఒప్పుకున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల తర్వాత ఈ రోజు మొదటి సారిగా గిరాయ గుట్ట తండా లోనీ నేనావత్ మంజుల మోహన్ గార్ల ఏకైక కుమార్తె దిను అనే అమ్మాయి వివాహం జరిగింది కనుక ఆ రోజు ఎన్నికల లో నాకు మద్దతు తెలిపిన కార్యకర్తల చేతుల మీదుగా మొదటి చెక్ అందించడం జరిగినది. ఇది చూసిన గ్రామ పంచాయతీ ప్రజలు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్, ఉప సర్పంచ్ రాజు, వార్డు సభ్యులు రాణి పాండు, రాజు, మౌనిక రమేష్, కుమార్,సరిత నరేష్ బాబు, సువర్ణ మురళి, సరిత కిషన్, పూజారి పెంటూ,సీనియర్ నాయకులు శ్రీను, బాల్ రామ్, మంగులాల్, పరమేశ్, సూర్య మరియు యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన గ్రామ సర్పంచ్ బదావత్ సూర్య నాయక్



తొలి అక్షరం/ నెక్కొండ ఏప్రిల్ 30: వరంగల్ జిల్లా మండల పరిధిలోని నాజీ తండకు చెందిన స్వర్గీయులు ధరావత్ రమేష్- మంగమ్మ కుమార్తె వివాహానికి హాజరైన గ్రామ సర్పంచ్ బాదావత్ సూర్య ఉప సర్పంచ్ రాము, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బానోతు వీరన్న( చిన్న ) వార్డ్ మెంబర్ బానోతు నెహ్రూ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.


# ఉపాధి హామీ పథకం పనులను ప్రారంభించిన బంజరపల్లి సర్పంచ్ భుక్య రమేష్ రాథోడ్




తొలి అక్షరం/ నెక్కొండ ఏప్రిల్ 30: వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని బంజరు పల్లె గ్రామం లోని పాలెం చెరువులో ఉపాధి హామీ పథకం లో భాగంగా పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాగ్య నాయక్ తండ సర్పంచ్ బాజు మిట్టు హాజరయ్యారు.. సర్పంచ్ మాట్లాడుతూ వేసవి దృశ్య ఎండ తాపం తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకొని పనిచేయాల్సిందిగా కోరడం జరిగింది.. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ మౌనిక రాజ్, మాజీ సర్పంచ్ బోడో లింగం నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తీర్నల్ జమ్మిలాల్ శంకరి,బాలు లింగం శంకర్ లాల్,సదర్ లాల్,సాగర్ రాజేష్ రంజా, కొమురయ్య కందికొండ బాబు, వీరన్న శంకర్, అనిల్ ఫీల్డ్ అసిస్టెంట్ సురేష్ మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# పది ఫలితాల్లో 'విజ్ఞాన భారతి' ప్రభంజనం

**- ప్రధానోపాధ్యాయులు అక్కినపల్లి సతీష్ కుమార్**





తొలి అక్షరం/పర్వతగిరి ఏప్రిల్ 30: వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని చింత నెక్కొండ గ్రామంలోని విజ్ఞాన భారతి విద్యాలయంలో పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మండలంలోని చింత నెక్కొండ గ్రామం విజ్ఞాన భారతి విద్యాలయం హై స్కూల్ విద్యార్థులు కుడికాల ప్రశస్తి 568, ఓరుగంటి అక్షయ 565 మార్కులు సాధించి, మండల టాపర్లుగా నిలిచినట్లు పాఠశాల కరస్పాండెంట్ అక్కినపెల్లి సతీష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆయన అభినందించారు. అద్భుత ఫలితాలు సాధించడంలో కృషి చేసిన ఉపాధ్యాయులకు, సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పిట్ట కాల్ బోడు తండా గ్రామ సర్పంచ్ బదావత్ సూర్య నాయక్






తొలి అక్షరం/ నెక్కొండ ఏప్రిల్ 30: వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని మత్తడి తండకు చెందిన బానోతు వెంకన్న-మలోచి కూతురు వివాహానికి హాజరైన గ్రామ సర్పంచ్ బాదావత్ సూర్య ఉప సర్పంచ్ రాము. సోషల్ మీడియా కోఆర్డినేటర్ బానోతు వీరన్న( చిన్న ) వార్డ్ మెంబర్ బానోతు నెహ్రూ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా కిరణ్-శ్వేతల వివాహ రిసెప్షన్

- వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

పెద్దవంగర ఏప్రిల్ 30( తొలి అక్షరం): పెద్ద వంగర మండలంలోని పోచంపల్లి గ్రామానికి చెందిన వెటర్నరీ డాక్టర్ వెంకన్న కుమారుడు కిరణ్ - శ్వేతల వివాహ రిసెప్షన్ వేడుక గురువారం స్థానిక విజయలక్ష్మి గార్డెన్స్‌లో వైభవంగా జరిగింది. ఈ వేడుకకు అవుతపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మరబోయిన రవి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. తొర్రూరు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బసనబోయిన మహేష్, నాయకులు బసనబోయిన రాజేష్ మరియు పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలో వరుని కుటుంబ సభ్యులు, గ్రామ ప్రముఖులు మరియు బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహణ

- మీ కలలను పెద్దవిగా ఉంచండి, వాటిని సాధించే దిశగా ప్రతి రోజూ ఒక అడుగు ముందుకు వేయండి. మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది!
- తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి కేశంపేట్ మాజీ జడ్పిటిసి






**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 30:** మదర్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, వేములనర్వ గ్రామం, కేశంపేట మండలం వార్షికోత్సవ కార్యక్రమం అత్యంత ఘనంగా, ఉత్సాహభరితంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి కేశంపేట్ మాజీ జడ్పిటిసి హాజరై విద్యార్థులకు ప్రేరణనిచ్చే సందేశాన్ని అందించారు.ప్రియమైన విద్యార్థులారా,మీరు ఈ రోజు చేసే చిన్న ప్రయత్నాలే రేపటి గొప్ప విజయాలకు పునాది అవుతాయి. ప్రతి రోజూ కొత్తగా నేర్చుకోవడం, తప్పుల నుంచి పాఠాలు నేర్చుకోవడం మీను మరింత బలంగా తయారు చేస్తుంది.పరీక్షలు కేవలం మార్కుల కోసం మాత్రమే కాదు, మీ సహనం, పట్టుదల, క్రమశిక్షణను పరీక్షించే అవకాశాలు. మీపై మీరు నమ్మకం ఉంచండి. కష్టపడండి, నిజాయితీగా ముందుకు సాగండివిజయం మీ వెంట వస్తుంది.విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించారు. మదర్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రధానోపాధ్యాయులు కృష్ణ, యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు ఆదర్శ స్కూల్ ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి, చిన్న నరసింహ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## షాద్ నగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో పాలీసెట్ -2026 అభ్యర్థులకు ఉచిత కోచింగ్ కార్యక్రమం

**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 30:** షాద్ నగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఎం.పరమేశ్వర్ పాలీసెట్ -2026 పరీక్ష అభ్యర్థులకు ఉచిత కోచింగ్ నిర్వహిస్తామని తెలిపారు.షాద్ నగర్ పట్టణంలోని కళాశాలలో మే 1 నుంచి 12 వరకు ఈ కోచింగ్ జరుగుతుంది. అప్లై చేసిన అభ్యర్థులందరూ పాల్గొనవచ్చు. ఆసక్తి ఉన్నవారు ఏప్రిల్ 25 నుంచి కళాశాలకు వచ్చి రిజిస్టర్ చేసుకోవాలని ప్రిన్సిపల్ సూచించారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పరీక్షలో విజయం సాధించాలని అభ్యర్థులకు విజ్ఞప్తి చేశారు. కళాశాల నుంచి జారీ చేసిన ప్రెస్ నోట్ ప్రకారం, ఈ కార్యక్రమం అభ్యర్థుల సిద్ధతకు గణనీయంగా దోహదపడుతుంది.

## ఆత్మీయులు జర్నలిస్టు రమేష్ దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 30:** సమాజానికి అంకితభావంతో పనిచేస్తూ....వార్తల ద్వారా ప్రజలకు నిజాలను చేరవేస్తున్న ఆత్మీయులు జర్నలిస్టు రమేష్ గారు, ఆయన జీవిత భాగస్వామి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. కుటుంబ బంధాలను పరిరక్షించుకుంటూ, వృత్తి జీవితంలోనూ అద్భుతమైన ప్రతిభను చాటుకుంటున్న ఈ దంపతులు అనేక మందికి ఆదర్శంగా నిలుస్తున్నారు.జర్నలిజం రంగంలో నిబద్ధతతో ముందుకు సాగుతున్న రమేష్ గారికి, ప్రతి అడుగులోనూ తోడుగా నిలుస్తూ....కుటుంబ బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తున్న ఆయన సహచరిది విశేష పాత్ర. ఇద్దరూ పరస్పర అవగాహన, విశ్వాసం, ప్రేమతో తమ దాంపత్య జీవితం విజయవంతంగా కొనసాగిస్తూ సంతోషకరమైన కుటుంబానికి నాంది పలుకుతున్నారు.ఈ సందర్భంగా స్నేహితులు, బంధువులు, సహచరులు దంపతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ... వారి దాంపత్య జీవితం ఇలాగే ఆనందంగా, ఆయురారోగ్యాలతో నిండాలని ఆకాంక్షిస్తున్నారు.రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధిస్తూ, కుటుంబ సంతోషం మరింత పెరగాలని ఆశిస్తున్నారు.

## వేసవి సెలవుల్లో చదరంగం శిక్షణ

- షాద్‌నగర్‌లో చెస్ అకాడమీ క్లాసులు ప్రారంభం




**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 30:** వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేలా షాద్‌నగర్‌లో చెస్ అకాడమీ ప్రత్యేక శిక్షణ తరగతులను ఏర్పాటు చేశామని చెస్ మాస్టర్ వానరాశి జగన్ అన్నారు. పిల్లల మేధస్సు, ఆలోచన శక్తిని పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని అకాడమీ నిర్వాహకుడు పానరాశి జగన్ తెలిపారు.చదరంగం (చెస్) ద్వారా పిల్లల్లో ఏకాగ్రత, నిర్ణయ సామర్థ్యం, సమస్యలను పరిష్కరించే నైపుణ్యం అభివృద్ధి చెందుతాయని ఆయన పేర్కొన్నారు. చిన్న వయసులోనే ఈ నైపుణ్యాలను అలవాటు చేస్తే భవిష్యత్తులో విద్యా రంగంలోనూ, ఇతర రంగాల్లోనూ మంచి ఫలితాలు సాధించవచ్చని వివరించారు.వేసవి సెలవుల్లో ఖాళీ సమయాన్ని వృథా చేయకుండా, పిల్లలను సృజనాత్మక దిశగా నడిపించాలనే లక్ష్యంతో ఈ చెస్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. అనుభవజ్ఞులైన కోచ్‌లతో పాఠాలు అందించనున్నామని, ప్రారంభ స్థాయి నుంచి అభ్యాసం కల్పించనున్నామని చెప్పారు.ఈ శిక్షణకు ఆసక్తి గల విద్యార్థులు, తల్లిదండ్రులు వెంటనే తమ పేర్లను నమోదు చేసుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు. మరిన్ని వివరాల కోసం షాద్ నగర్ చెస్ అకాడమీ మొబైల్ నెంబర్ 9346843126,9666723582 సంప్రదించవచ్చని సూచించారు.

## ఇందిరమ్మ గృహ నిర్మాణ ప్రారంభోత్సవానికి హాజరైన జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్



**తొలి అక్షరం/ నెక్కొండ ఏప్రిల్ 30:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని గొల్లపల్లి గ్రామాని కి చెందిన మాదారపు కనక లక్ష్మి కి మంజూరైన ఇందిరమ్మ గృహ నిర్మాణంలో. భాగంగా నూతన దర్వాజా ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్ మాట్లాడుతూ నిరుపేదలకు. ఇందిరమ్మ.గృహ నిర్మాణ పథకం. ఆసరాగా నిలుస్తున్నది ఎన్నో ఏండ్ల నుంచి నిరుపేదలకు ఇల్లు లేక అవస్థలు పడుతున్న తరుణంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ కమిటీల ద్వారా నిరుపేదలను గుర్తించి వారికి ప్రభుత్వం ద్వారా ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరుగుతున్నది ఈ పథకం ద్వారా మొదటి విడుతగా గొల్లపల్లి గ్రామంలో 18 ఇండ్లు మంజూరు కాగా అందరికీ బిల్లులు అందించడం జరిగింది. మరో విడుదల సాంక్షన్ అయిన ఇండ్లను ఇందిరమ్మ కమిటీల ద్వారా. పేదలను గుర్తించి వారికి త్వరలో మంజూరు పత్రాలు ఇవ్వబడును అని ఆయన తెలిపినారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ దాసరి స్వామి. జిల్లా యూత్ కమిటీ మెంబర్ బక్కి నరేష్. కాంగ్రెస్ మండల నాయకులు. బట్టు రవీందర్ కంది నరసింహారెడ్డి. బొమ్మెర యాలాద్రి. వంగరాజు. గ్రామ పార్టీ అధ్యక్షులు. మాదారపు మహేందర్ బూత్ కమిటీ మెంబర్ అప్పం రాంప్రసాద్ , ఎన్ ఎస్ యు ఐ నాయకులు అప్పం శివసాగర్, వార్డ్ మెంబర్ చీపతిరాజు .చల్లా లింగయ్య,మారం నర్సింహారెడ్డి. బిర్రు ప్రభాకర్ ముస్కు రాంప్రసాద్. (రేవంత్ రెడ్డి,)కొంగర మదార్. నాగపురి పవన్. దద్దు కుమారస్వామి దద్దు నరేష్. కుక్కల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని అభినందించిన గ్రామ సర్పంచ్ కునూరు సాయికుమార్ గౌడ్




**తొలి అక్షరం/రామన్నపేట, ఏప్రిల్ 30:** పదో తరగతి ఫలితాల్లో రామన్నపేట మండలంలోని భోగార గ్రామానికి చెందిన రామన్నపేట మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమా రమేష్ కుమారుడు సద్గురు యాదవ్ కు 532/మార్కులురి సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచిన బోగారం గ్రామ సర్పంచ్ శ్రీ కూనూరు సాయికుమార్ గౌడ్ గారు ఈరోజు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థి నివాసానికి నేరుగా వెళ్లిన సర్పంచ్, వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థికి శాలువా కప్పి, మిఠాయిలు తినిపించి ఘనంగా సన్మానం చేశారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ, సాధారణ మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చి, పట్టుదలతో చదివి ఇంతటి ఉత్తమ ఫలితాలు సాధించడం ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. విద్యార్థి తల్లిదండ్రుల కష్టానికి తగిన ప్రతిఫలం లభించిందని, భవిష్యత్తులో ఈ విద్యార్థి మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. గ్రామంలోని ఇతర విద్యార్థులు కూడా వీరిని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.సర్పంచ్ గారు స్వయంగా తమ ఇంటికి వచ్చి ప్రోత్సహించడం పట్ల విద్యార్థి మరియు వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ, సర్పంచ్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోగారం ఉపసర్పంచ్ బై కానీ ఉమా మహేష్ యాదవ్ ఒకటో వార్డు మెంబర్ గోగు ప్రమీల రమేష్ యాదవ్ ఐదో వార్డ్ మెంబర్ నేరటి మానస సురేష్ యాదవ్ ఆరో వార్డు మాజీ వార్డు మెంబర్ కూనూరు రాజుగారు వనం సిద్దేశ్వరి గారు కునూరు మహేష్ గౌడ్ గోగు మధు యాదవ్ గోగు సత్యనారాయణ యాదవ్ బడుగు శివ నేత కొక్కుల శంకర్ మేడి కృష్ణ తదితరులు పాల్గొనడం జరిగింది

## గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన కరాటే విద్యార్థులను అభినందించిన ఎసిపి లక్ష్మీనారాయణ

**బుడోఖాన్ కరాటే క్లబ్ విద్యార్థులకు అభినందనలు**

**కరాటే తో పాటు చదువులోను రాణించాలి: షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 30:** హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం లో ఇటీవల జరిగిన గిన్ని స్ వరల్డ్ రికార్డ్ లో భాగంగా జరిగిన అతి పెద్ద కరాటే ప్రదర్శనలో పాల్గొన్న షాద్నగర్ యాదవ్ బుడోఖాన్ కరాటే క్లబ్ కు చెందిన విద్యార్థులకు బుధవారం షాద్నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ తమ కార్యాలయంలో విద్యార్థులను మరియు కరాటే మాస్టర్లను అభినందించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ... విద్యార్థులు కరాటే తో పాటు చదువులో కూడా రాణించాలని కరాటే లో ఉన్నత స్థాయికి ఎదగాలని మొబైల్ ఫోన్లను వాడకుండా కరాటే మరియు ఇతర క్రీడలు ఆడుకోవాలని సూచించారు. దీంతో విద్యార్థులు మానసికంగా శారీరకంగా దృఢంగా తయారవుతారని ఏసిపి లక్ష్మీనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిపి లక్ష్మీనారాయణ తో పాటు యాదవ్ బుడోఖాన్ కరాటే డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ సాయినాథ్ యాదవ్ మరియు సీనియర్ కరాటే మాస్టర్ జర్నలిస్ట్ నరేందర్ నాయక్, మాస్టర్ ఉత్తేజ్ మాస్టర్ శ్రీను నాయక్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## బాల్య వివాహాలకు విరుద్ధం, మూఢనమ్మకాల పై అవగాహన కార్యక్రమం

- రెడ్లవాడ గ్రామ సర్పంచ్ దగ్గు సంతోష్ గాంధీ





**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 30:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని రెడ్ల వాడ గ్రామంలో 99 రోజుల ప్రగతి -పాలన లో భాగంగా బాలికల భద్రతా, బాల్య వివాహలు విరుద్ధంగా, మూఢనమ్మకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రెడ్లవాడ గ్రామంలో బాలికల భద్రతా గురించి సమావేశం నిర్వహించి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాల్యవివాహాలు, బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలపై, మరియు వారి భద్రతాను ఉద్దేశించి రెడ్లవాడ గ్రామ సర్పంచ్ దగ్గు సంతోష్ గాంధీ ఈ సమావేశంలో మాట్లాడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ఉప సర్పంచ్ మేకల ప్రవీణ్ , గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగార్జున , గ్రామ విశ్రాంతి ఉపాద్యాలు బాబా సార్, అంగన్వాడి సూపర్వైజర్ నజ్మా , వార్డు సభ్యులు శ్రీ నాలబల లలిత , పల్లకొండ వెంకన్న ,రావుల రాజు, పులి సునిత,బాధవత్ సునిత ,గుండెబోయిన కవిత, అంగన్వాడి నిర్వాహకులు షమీనా ,రావుల యకలక్ష్మి గారు, మలోత్ సునీత , గ్రామ ఏ ఎన్ ఎం నాగలక్ష్మి , ఆషా వర్కర్ శ్యామల,కవిత మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన నంద్యాల



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 30:** రామన్నపేట మండల ప్యాక్స్ చైర్మన్ పదివిని పొడిగించిన సందర్భంగా లిప్రభుత్వ విప్ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వేరేశం మర్యాదపూర్వకంగా కలిసిన రామన్నపేట ప్యాక్స్ చైర్మన్.... నంద్యాల బిక్షం రెడ్డి టీపీసీసీ అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర మాజీ సర్పంచ్ గుత్తా నరసింహారెడ్డి

## రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రామచంద్రనాయక్



**తొలి అక్షరం/నర్సింహులపేట ఏప్రిల్ 30 :** రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ నర్సింహులపేట మండలంలోని గోల్ తండాకు చెందిన లునావత్ బిచ్చ నాయక్ కుమారుడు మంగీలాల్ -సునీత దంపతుల రిసెప్షన్ వేడుక గురువారం నిర్వహించగా ఎమ్మెల్యే రామచంద్రనాయక్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జీనుకల రమేష్, మండల సర్పంచుల పోరం అధ్యక్షులు బాబు రావు,ఎస్టీ సెల్ అధ్యక్షులు ద్రసు నాయక్ , కాలం రవీందర్ రెడ్డి, అల్వాల శ్రీనివాస్ , మాజీ ఎంపీటీసీ రాములు నాయక్ వివిధ గ్రామాల సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సహాయం అందజేత




**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 30:** నకిరేకల్ నియోజకవర్గం రామన్నపేట మండల పరిధిలోని ఇంద్రపాలనగరశీ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు చిన్నపాక సురేష్ సతీమణి అనిత అకాల మరణం చెందగా వారి మృతదేహానికి పూలమాల వేసి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చిన నకిరేకల్ మాజీ శాసనసభ్యులచిరుమర్తి లింగయ్య ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గర్దాసు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు

# దత్తతపై అవగాహన.. చట్టబద్ధతే రక్షణ మార్గం

## ఫరూక్ నగర్ ఎంపీడీవో జాన్సిలాల్







**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 30:** పిల్లల దత్తత విషయంలో చట్టబద్ధ ప్రక్రియను పాటించడం అత్యంత ముఖ్యమని అధికారులు స్పష్టం చేశారు. ఫరూక్నగర్ మండల ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన దత్తత అవగాహన సదస్సు ఈ విషయంపై స్పష్టతనిచ్చింది. షాద్ నగర్ సీడీపీవో ఉదయ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఫరూక్నగర్ ఎంపీడీవో బన్సీలాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు విజయ, సంధ్యలు దత్తతకు సంబంధించిన నిబంధనలను వివరించారు. వారి ప్రకారం, దత్తత తీసుకునే దంపతులు కనీసం రెండు సంవత్సరాలు కలిసి జీవించి ఉండాలి. దంపతుల వయస్సు కలిపి పిల్లవాడి వయస్సు కంటే కనీసం 25 సంవత్సరాలు ఎక్కువ ఉండాలి. ఒంటరి మహిళ ఏ వయస్సు పిల్లనైనా దత్తత తీసుకోవచ్చు, అయితే ఒంటరి పురుషుడు ఆడపిల్లను దత్తత తీసుకోలేడు. దత్తత తీసుకునే వారి వయస్సు 25 నుంచి 55 సంవత్సరాల మధ్య ఉండాలి. సీడీపీవో ఉదయ మాట్లాడుతూ... దత్తతకు ముందు బాలల సంరక్షణ కేంద్రాలు పూర్తిస్థాయి విచారణ జరిపి, దత్తత తీసుకునే వారి ఆర్థిక, సామాజిక పరిస్థితులను పరిశీలించిన తర్వాతే పిల్లలను అప్పగిస్తాయని తెలిపారు. కొందరు పిల్లలను తీసుకుని పోషించలేక విక్రయించే ఘటనలు ఉన్నాయని హెచ్చరించారు. హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ...గ్రామాల్లో ఆడపిల్లల సంఖ్య ఎక్కువగా ఉన్న కుటుంబాలు కొన్నిసార్లు పిల్లలను అమ్మే ఘటనలు జరుగుతున్నాయని తెలిపారు. ఇలాంటి సంఘటనలు తెలిసిన వెంటనే 1098 హెల్ప్‌లైన్ లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పిల్లల్ని చట్ట విరుద్ధంగా కొనుగోలు చేయడం, అమ్మడం రెండూ నేరమని, సెక్షన్ 80 & 81 ప్రకారం మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు లక్ష రూపాయల జరిమానా విధించబడుతుందని తెలిపారు. ఎంపీడీవో బన్సీలాల్ మాట్లాడుతూ... ఆసుపత్రుల ద్వారా లేదా దళారుల ద్వారా అనధికారంగా పిల్లలను దత్తత తీసుకోవడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. పిల్లలు కావాలనుకునే వారు తప్పనిసరిగా బాలల సంరక్షణ కేంద్రాల ద్వారా మాత్రమే చట్టబద్ధంగా దత్తత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ జంగయ్య, రజియా సుల్తానా, ఐసిడిఎస్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, విలేజ్ సెక్రటరీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# 10వ తరగతి ఫలితాల్లో విజయ కేతనం ఎగురవేసిన శ్రీ కాకతీయ హై స్కూల్ విద్యార్థులు

- ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ప్రిన్సిపాల్ స్వాతి రెడ్డి
- లోహిత్ 567/600 సాయి పునీత్ 563/ 600,శరణ్య 545/ 600 , అక్షిత 539/600 రణదీప్ 530/600 ఆఫ్రీన్ 527/600




**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 30:** పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో షాద్ నగర్ పట్టణం భాగ్యనగర్ లో గల శ్రీ కాకతీయ హై స్కూల్ దూసుకుపోతుంది. బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో షాద్ నగర్ పట్టణంలోనే మంచి ఉత్తీర్నత సాధించి మంచి స్థానంలో నిలదొక్కుకున్నారు విద్యార్థులు. ఈ సందర్భంగా ఉత్తీర్నత సాధించిన విద్యార్థులకు శ్రీ కాకతీయ స్కూల్ ప్రిన్సిపల్ స్వాతి రెడ్డి మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించిన విధ్యర్థులందరికీ పేరెంట్స్ కి ఘనంగా సత్కరించారు. తదుపరి స్కూల్ ఆవరణలో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. పాఠశాల అధ్యాపక సిబ్బంది విద్యార్థులు వారి తల్లిదండ్రులకు శుభాభినందనలు తెలిపారు. ఈ సంబరాల్లో స్కూల్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# వికలాంగుల పెన్షన్ రూ.6000లకు పెంచాలి

## హామీల అమలుకు ఉద్యమం చేస్తాం

### ఎన్పి ఆర్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి,ప్రధాన కార్యదర్శి జెర్కొని రాజు




**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 30:** వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో షాద్‌నగర్ నియోజకవర్గ సమావేశం స్థానిక యూనివర్సల్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి భుజంగారెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్కొని రాజు హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్‌లో వికలాంగుల సంక్షేమానికి తగిన ప్రాధాన్యం కల్పించలేదని ఆయన విమర్శించారు. మొత్తం రూ. 3.24 లక్షల కోట్ల బడ్జెట్‌లో వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం-2016 ప్రకారం 5 శాతం నిధులు కేటాయించాల్సి ఉన్నప్పటికీ, ఆ దిశగా చర్యలు కనిపించడం లేదన్నారు. గత బడ్జెట్‌లో కేటాయించిన నిధులతో పోల్చితే ప్రస్తుత బడ్జెట్‌లో కూడా ఎలాంటి పురోగతి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా, శిశు , వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖకు కేటాయించిన నిధుల్లో వికలాంగుల వాటాను స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు చేయూత పెన్షన్లను పెంచడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రజాపాలనలో లక్షలాది మంది దరఖాస్తు చేసుకున్నప్పటికీ, పరిమిత సంఖ్యలోనే కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని ప్రకటించడం సరైంది కాదన్నారు. బాలభరోసా వంటి పథకాలకు నిధులు కేటాయించకపోవడం వల్ల వాటి అమలు సందిగ్ధంలో పడిందని తెలిపారు. వికలాంగులకు అవసరమైన సహాయ పరికరాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో సౌకర్యాల కల్పనలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా వికలాంగుల హక్కులకు సంబంధించిన చట్టాల అమలులో విఫలమవుతోందని ఆరోపించారు. ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్కొని రాజు మాట్లాడుతూ... జిల్లాలో వికలాంగులకు అందాల్సిన సహాయ పరికరాలు, స్వయం ఉపాధి రుణాలు అందడం లేదన్నారు. సమస్యల పరిష్కారం కోసం అధికారులు స్పందించడం లేదని, ప్రతి నెలా ఇవ్వాల్సిన పెన్షన్ల పంపిణీ ఆలస్యమవుతోందని తెలిపారు. సంక్షేమ పథకాలలో 5 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాన్ని తీవ్రతరం చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మొఘదటి ప్రమోద్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం నియోజకవర్గ కమిటీని ఏర్పాటు చేయగా, మధునాల యాదయ్య, తుంపల్లి రవీందర్, ఏడమా మురళీధర్ రెడ్డి, శంకర్, నెహ్రూ, మనిలా, కుసుమ, జెసిక, గౌసియాలు సభ్యులుగా ఎంపికయ్యారు.

# కేశంపేట్ మండల ముదిరాజ్ సంఘం నూతన భవన గృహప్రవేశోత్సవం వైభవంగా





**తొలి అక్షరం/కేశంపేట్,ఏప్రిల్ 30::** కేశంపేట్ మండల ముదిరాజ్ సంఘం నూతన భవన గృహప్రవేశోత్సవం వైభవంగా జరిగింది. ముఖ్య అతిథిగా తాలూకా అధ్యక్షులు మంగా వెంకటేష్ ముదిరాజ్ విచ్చేశారు. మాట్లాడుతూ, ఐక్యమత్యంతో అందరూ ముందుకు సాగాలని, రాబోయే కాలంలో రాజకీయ రంగంలో అడుగుపెట్టాలని పిలుపునిచ్చారు. గౌరవాధ్యక్షులు చెట్ల జంగయ్య ముదిరాజ్, కోశాధికారి కొండ యాదయ్య ముదిరాజ్, కార్యవర్గ నిర్వాహకులు పిట్టల అంజయ్య ముదిరాజ్, తాలూకా యువత అధ్యక్షుడు శ్రీధర్ వర్మ ముదిరాజ్, యువత ఉపాధ్యక్షుడు మంగ అశోక్ ముదిరాజ్, మహిళా అధ్యక్షురాలు జూపల్లి అనసూయమ్మ ముదిరాజ్, ఫరక్‌నగర్ మండల ఉపాధ్యక్షుడు మదలాపూర్ సతీష్ ముదిరాజ్, చల్ల భరత్ ముదిరాజ్, సహదేవ ముదిరాజ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ వర్మ ముదిరాజ్ మాట్లాడుతూ, ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో అందరూ చైతన్యంగా ఉండాలని, ప్రతి ముదిరాజ్ వ్యక్తి ముందుంటూ పోరాడాలని ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కేకే యాదయ్య ముదిరాజ్, వీరముని రమేష్ ముదిరాజ్, మాజీ అధ్యక్షులు కడాల నరసింహులు, జూలపల్లి అంజయ్య, పొలిముని సతీష్, జూలపల్లి వెంకటయా, పిట్టల బాలరాజు, కడీల అంజయ్య, అంగారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వెంటనే ప్రారంభించాలి

## నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 30:** నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని రామన్నపేట మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సందర్శించారు. రోజుల తరబడి కల్లాల్లో నిల్వ ఉంచిన ధాన్యపు కుప్పలను ఆయన పరిశీలించి, రైతుల సమస్యలను తెలుసుకున్నారు. పంట పండించడం కంటే, పండించిన పంటను మార్కెట్‌లో అమ్మడం పెద్ద సవాలుగా మారింది అని రైతులు వాపోయారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రతి విషయంలో రాజకీయం చేస్తోందని ఆయన విమర్శించారు. ఎన్నికల సమయంలో రాజకీయాలు చేయడం సహజమే కానీ, వడ్ల కొనుగోళ్లలో కూడా రాజకీయాలు చేయడం అనర్థమైన చర్యగా ఆయన అభివర్ణించారు. ఆరు నెలలు కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి అష్టకష్టాలు పడుతున్నామని, వాతావరణ మార్పులతో మా గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యేకు ధనదాహం తప్ప రైతుల బాధలు, సమస్యలు పట్టవని, గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు మిల్లర్లతో చేతులు కలిపి రైతులను అన్యాయం చేస్తున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ధాన్యం కొనుగోలు వెంటనే ప్రారంభించాలని, రైతులకు అన్యాయం జరగకుండా ప్రతి గింజను కొనుగోలు చేయాలని జాయింట్ కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి అవకతవకలు జరిగినా, రైతులకు నష్టం కలిగించే చర్యలు తీసుకున్నా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాకు దిగుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పోషబోయిన మల్లేశం ఇంద్రపాలనగరం గ్రామ సర్పంచ్ గర్దాసు విక్రమ్‌బోగారం గ్రామ సర్పంచ్ కోనూరు సాయికుమార్ గౌడ్ యువజన విభాగం అధ్యక్షులు బత్తుల వెంకన్న టిఆర్ఎస్ పార్టీ నాయకులు మందడి .సాగర్ రెడ్డి కన్నెబోయిన బలరాం గర్దాసు. కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు

# సర్దార్ నగర్‌లో తై బజారు వేలం మే 4న




**తొలి అక్షరం/షాబాద్, ఏప్రిల్ 30:** 202627 ఆర్థిక సంవత్సరానికి సర్దార్ నగర్ గ్రామ పంచాయతీ పరిధిలో వాయిదా వేసిన తై బజారు వేలం పాటను మే 4న తిరిగి నిర్వహిస్తామని మండల పంచాయతీ అధికారి శ్రీ నాసరయ్య తెలిపారు. బుధవారం మాట్లాడిన ఆయన, వేలం మే 4 సోమవారం ఉదయం 10:30 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరుగుతుందని పేర్కొన్నారు. పాల్గొనాలనుకునే వారు మే 2 సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తు, డిడి సమర్పించి ప్రవేశ పత్రం పొందాలని సూచించారు. పూర్తి షరతులు, నియమాలు తెలుసుకోవాలంటే గ్రామ పంచాయతీ కార్యదర్శిని సంప్రదించాలని ఆయన కోరారు

# కొందుర్గు బీజేవైఎం నాయకులపై బిఆర్ఎస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును కొట్టివేసిన షాద్ నగర్ న్యాయస్థానం






**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 30:** కొందుర్గు మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు కోసం బీజేవైఎం ఆధ్వర్యంలో చేపట్టిన పోరాటం అడ్డుగా మారిన ఘటనకు సంబంధించి ఐదేండ్ల తర్వాత ఈ కేసులో కీలక తీర్పు వచ్చింది. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ న్యాయస్థానం బిఆర్ఎస్ ప్రభుత్వం బీజేపీ నాయకులపై నమోదు చేసిన అక్రమ కేసును కొట్టివేసింది. ఎందుకు కేసు నమోదు చేశారు? 2021 జులై 22న కొందుర్గు మండల కేంద్రంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ సురభి వాణి, ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ల పర్యటన సందర్భంగా బీజేవైఎం ఆధ్వర్యంలో గ్రామ పేద విద్యార్థుల కోసం మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు మరియు జాబ్ క్యాలెండర్ విడుదల ద్వారా ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాలని ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా ఉదృతంగా మారడంతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం బీజేపీ / బీజేవైఎం నాయకులపై సమాచారం లేకుండానే అక్రమ కేసులో చేర్చింది. ఆ కేసులో ఏ1 బోయ అశోక్, ఏ2 నరేందర్, ఏ3 కౌన్సిలర్ ప్యాట అశోక్ కుమార్, ఏ4 మధు, ఏ5 పెరుమల్ల యాదయ్య, ఏ6 శనమోని యాదయ్య, ఏ7 ఆనంద్ కుమార్, ఏ8 కిరణ్ కుమార్, ఏ9 బైకని లింగం యాదవ్ లను నిందితులుగా నమోదు చేసింది. కోర్టు తీర్పు మరియు న్యాయవాది పాత్రఈ కేసు ఐదేళ్లు షాద్ నగర్ కోర్టు చుట్టూ తిరిగిన తర్వాత చివరికి కోర్టు బీజేపీ నాయకులపై నమోదు చేసిన అక్రమ కేసును కొట్టివేసింది. కోర్టు విచారణలో బీజేపీ నాయకుల తరఫున న్యాయవాది కందూరి మనోహర్ రెడ్డి వాదనలు వినిపించి, ధర్నాను పేద విద్యార్థుల ఉన్నత విద్య కోసం చేపట్టిన న్యాయమైన పోరాటంగా స్పష్టం చేశారు. తీర్పు వచ్చిన తర్వాత బీజేపీ నాయకులు న్యాయవాదికి ధన్యవాదాలు తెలిపారు. ఇంకా మిగిలి పోయిన సమస్య కొందుర్గు మండల కేంద్రంలో ఇప్పటికీ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు జరగలేదు. కానీ బీజేపీ నాయకులు జూనియర్ కళాశాల ఏర్పాటు కోసం తమ పోరాటం నిరంతరంగా కొనసాగుతుందని ప్రకటించారు. ఈ తీర్పును కొందుర్గు, షాద్ నగర్ పరిధిలోని పేద విద్యార్థుల విషయంలో న్యాయం దొరికిందని, యువత పోరాటానికి కోర్టు మద్దతుగా నిలిచిందని బీజేపీ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి.

# బుమ్రా కూడా మనిషే.. మరమనిషి కాదు

- ముంబై ఇండియన్స్ బౌలింగ్ కోచ్ కీరన్ పోలార్డ్



పేలవ ఫామ్‌తో సతమతమవుతున్న ముంబై ఇండియన్స్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు ఆ జట్టు మేనేజ్‌మెంట్ అండగా నిలిచింది. బుమ్రా కూడా మనిషేనని, ఫామ్ కోల్పోవడం సహజమేనని ముంబై ఇండియన్స్ బౌలింగ్ కోచ్ కీరన్ పోలార్డ్ అన్నాడు. అతనికి ముంబై ఇండియన్స్ అండగా ఉంటుందని స్పష్టం చేశాడు.ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో బుధవారం జరిగిన మ్యాచ్‌లో బుమ్రా దారుణంగా విఫలమయ్యాడు. 4 ఓవర్లు బౌలింగ్ చేసి ఒక్క వికెట్ తీయకుండా 54 పరుగులు సమర్పించుకున్నాడు. ఇప్పటి వరకు 8 మ్యాచ్‌లు ఆడిన బుమ్రా రెండు వికెట్లు మాత్రమే తీసాడు. బుమ్రా ఐపీఎల్ కెరీర్‌లోనే ఈ సీజన్ అతనికి వరస్ట్‌గా మారిపోయింది. దాంతో అతనిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్ అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్న కీరన్ పొలార్డ్.. బుమ్రా వైఫల్యం గురించి మాట్లాడాడు. ‘ఏ ఆటగాడైనా సరైన ప్రదర్శన చేయలేకపోతే.. వెంటనే ప్రతి చిన్న విషయాన్ని నిశితంగా పరిశీలిస్తుంటాం. సదరు ఆటగాడు ఎందుకు ఆడలేకపోతున్నాడనే దానిపై చర్చలు పెడుతుంటాం. ఇలాంటి వాటి నుంచి జస్‌ప్రీత్ బుమ్రా మినహాయింపేమీ కాదు. గత కొన్నేళ్లుగా అతను ఎలాంటి ప్రదర్శన కనబర్చాడో మనం చూశాం. బుమ్రా కూడా మనిషే కదా.. అతను కూడా తప్పులు చేస్తాడు. కాలం కలిసి రానప్పుడు గతంలో చేసిన మంచిని గుర్తు చేసుకోవాలి. బుమ్రా తన స్థాయికి తగ్గట్లు రాణించ లేకపోయాడు. అయినా.. ఇప్పటికీ అతను వరల్డ్ నంబర్‌వన్ బౌలర్. అలానే మా ముంబై ఇండియన్స్‌కు కీలక బౌలర్.

# అగ్రస్థానంపై కన్నేసిన ఆర్సీబీ

ఇండియన్ ప్రీమియర్ లీగ్ వేదికగా నేడు మరో రసవత్తపోరుకు రంగం సిద్ధమైంది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా జరగనున్న ఈ మ్యాచ్‌లో ఆతిథ్య గుజరాత్ టైటాన్స్ జట్టుతో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడనుంది. ఈ మ్యాచ్‌లో విజయం సాధించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకోవాలని ఆర్సీబీ చూస్తుండగా.. మరో విజయాన్ని తమ ఖాతాలో వేసుకోని ప్లేఆఫ్స్‌కు మార్గం సుగమం చేసుకోవాలని గుజరాత్ జట్టు ప్లాన్ చేస్తోంది. ఐపీఎల్ పాయింట్ల పట్టిక ప్రకారం.. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఇప్పటివరకు ఆడిన 8 మ్యాచ్‌లలో 6 గెలిచింది. ం1.919 నెట్ రన్ రేట్‌తో టేబుల్‌లో రెండో స్థానంలో నిలిచింది. ఒకవేళ గుజరాత్ టైటాన్స్ మ్యాచ్‌లో గెలిస్తే.. ఆర్సీబీ అగ్రస్థానానికి చేరుతుంది. ఆర్సీబీ ఆడిన గత 5 మ్యాచ్‌లను పరిశీలిస్తే 4 విజయాలు ఉండడం విశేషం. అలాగే శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలోని గుజరాత్ టైటాన్స్ జట్టు ఆడిన 8 మ్యాచ్‌ల్లో 4 మ్యాచ్‌ల్లో విజయం సాధించి.. పాయింట్ల పట్టికలో -0.475 నెట్ రన్ రేట్‌తో 5వ స్థానంలో నిలిచింది.



ఈ మ్యాచ్ అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో గురువారం అనగా ఏప్రిల్ 30న, భారత కాలమానం ప్రకారం రాత్రి 7:30 గంటలకు జరుగుతుంది. టాస్ రాత్రి 7 గంటలకు ఉంటుంది. ఈ మ్యాచ్ స్టార్ స్పోర్ట్స్ లేదా జియో హాట్‌స్టార్ వేదికలా ప్రత్యక్ష ప్రసారం చూడవచ్చు. ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు 7 సార్లు తలపడ్డారు. అందులో ఆర్సీబీ 4 మ్యాచ్‌ల్లో గెలుపొందగా.. గుజరాత్ టైటాన్స్ 3 మ్యాచ్‌ల్లో నెగ్గింది. దీన్ని బట్టి పరిశీలిస్తే గుజరాత్‌పై ఆర్సీబీ పైచేయిగా ఉంది. అయితే నేడు జరిగే మ్యాచ్‌లో ఏం జరుగుతుందో చూడాలి. ఈ రెండు టీమ్స్ కలిసి ఏప్రిల్ 24న బెంగళూరులోని ఎం.చిన్నస్వామి స్టేడియంలో తలపడ్డారు. ఆ మ్యాచ్‌లో ఆర్‌సీబీ 5 వికెట్ల తేడాతో గెలిచింది. జీటీ 205/3 స్కోరు చేసింది. ఇప్పుడు లీగ్ దశలో మరోసారి ఇరు జట్లు తలపడనున్నాయి. ఆ మ్యాచ్‌లో సాయి సుదర్శన్ సెంచరీ సాధించగా, శుభ్‌మన్ గిల్ 32 పరుగులు చేశాడు. ఆర్‌సీబీ లక్ష్యాన్ని ఛేదించి, 206/5 స్కోరుతో ముగించింది. విరాట్ కోహ్లీ 81 పరుగులు చేయగా, దేవదత్ పడిక్కల్ 55 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో టోర్నీలో అత్యధిక పరుగులు రాబట్టి విరాట్ కోహ్లీ ఆరెంజ్ క్యాప్ దక్కించుకున్నాడు. అలాగే గుజరాత్ టైటాన్స్ జట్టుపై అతని సగటు 60కి పైగా ఉంది. అలాగే అత్యధిక పరుగులు సాధించిన వారిలో గుజరాత్ టైటాన్స్ తరపున పోటీలో ఉన్నాడు.

# సూర్య ఆటపై మండిపడుతున్న అభిమానులు



2026 ఐపీఎల్‌లో భారీ అంచనాలతో బరిలోకి దిగిన ముంబయి ఇండియన్స్ పేలవ ప్రదర్శన కొనసాగుతోంది. ముఖ్యంగా ఆ జట్టు స్టార్ ప్లేయర్ సూర్య కుమార్ యాదవ్ ఫామ్ ఆందోళన కలిగిస్తోంది. తాజాగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్‌లోనూ ఇదే పరిస్థితి. ఐదు పరుగులే చేసి పెవిలియన్ బాట పట్టాడు. ఈ సీజన్‌లో ఎనిమిది మ్యాచ్‌లు ముగిసినా సూర్య నుంచి చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ రాలేదు. దీంతో “స్కై”పై అభిమానులు విమర్శలు గుప్పిస్తున్నారు. అతడి కెరీర్ ముగిసినట్లేనా అంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.ఈ సీజన్‌లో సూర్యకుమార్ పూర్తిగా ఫామ్ కోల్పోయాడు. ఎనిమిది ఇన్నింగ్స్‌లలో 20.25 సగటున 162 పరుగులు మాత్రమే చేశాడు. సగటు మరీ దారుణంగా ఉంది. స్ట్రైక్ రేట్ 140.87 నమోదైంది. అయితే మిడిలార్డర్‌లో బాగా ఆడతాడనుకున్న స్కై ఈ సీజన్‌లో సత్తా చాటలేకపోతున్నాడు. చివరి ఆరు ఇన్నింగ్స్‌లో సూర్య వరుసగా 6, 33, 0, 15, 36, 5 స్కోర్లు చేశాడు. అప్పుడప్పుడు మెరిసినా, ఈ సీజన్‌లో గేమ్‌ఛేంజర్ లాంటి ఆట మాత్రం ఆడలేకపోయాడు. ముంబయి ఇండియన్స్ మిడిల్ ఆర్డర్‌కు సూర్యకుమార్ ఎంతో కీలకం. ఓపెనర్లు కష్టపడుతున్న సమయంలో బాధ్యత తీసుకోవాల్సిన అతడు తరచూ నిరాశ పరుస్తున్నాడు.సూర్యకుమార్ ఫామ్ విఫలమవుతుండటంపై సోషల్‌మీడియాలో తీవ్ర చర్చ జరుగుతోంది. గతంలోలాగా సూర్య ఎందుకు ఆడలేకపోతున్నాడని, అతడి పేలవ ప్రదర్శన వల్ల టీమ్ నుంచి వైదొలగాల్సిన పరిస్థితి ఏర్పడుతుందా అంటూ కామెంట్లు పెడుతున్నారు. కీలక మ్యాచ్‌లలో రాణించలేకపోతున్నాడని అంటున్నారు. సూర్యకుమార్ ముంబయి ఇండియన్స్ స్టార్ బ్యాటర్లలో ఒకడు. ‘సూర్య కంప్లీట్‌గా ఫామ్ కోల్పోయాడు. అసలు అతడు టచ్‌లోనే లేడు. ఇలాంటి వ్యక్తి టీమ్‌ఇండియాకు ఎలా నాయకత్వం వహిస్తున్నాడో అర్థం కావట్లేదు. కెప్టెన్ అనేవాడు ముందుండి జట్టును నడిపించాలి. కానీ అతడు పరుగులు చేయడానికి తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాడు. ఇది ఇలాగే కొనసాగితే అతడు అనేక ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సి ఉంటుంది. కెప్టెన్సీ అనేది ప్రదర్శన ఆధారంగా వస్తుంది’ అని ఓ నెటిజన్ ఎక్స్‌లో రాసుకొచ్చాడు. అలాగే 2024 సౌతాఫ్రికాతో సిరీస్ నుంచే సూర్య ఫామ్‌లో లేడని, అతడు 2025 ఆసియా కప్‌లోనూ విఫలమయ్యాడని మరో నెటిజన్ పోస్టు చేశాడు. టీ20 వరల్డ్‌కప్‌లోనూ సూర్య ఒక్క మ్యాచ్‌లో మాత్రమే రాణించాడని రాసుకొచ్చాడు. సూర్య కెరీర్ దాదాపు ముగిసినట్లే! 2028 టీ20 వరల్డ్‌కప్ కోసం టీమ్‌ఇండియా ఇప్పట్నుంచే కొత్త కెప్టెన్‌ను నియమించి ప్రిపరేషన్ ప్రారంభించాలని మరో యూజర్ అన్నాడు. అయితే మరికొంత మంది మాత్రం సూర్యకు మద్దతుగా నిలుస్తున్నారు. ప్రస్తుతం సూర్యకు బ్యాడ్ ఫేజ్ నడుస్తుందని, కొంత ఓపిక పడితే అతడు సెట్ అవుతాడని భారీ ఇన్నింగ్స్‌తో కమ్‌బ్యాక్ అయ్యే ఛాన్స్ ఉందని అంటున్నారు. అయితే సూర్య ఇప్పటికైనా ఫామ్ అందుకొని పరుగులు సాధించాల్సిన అవసరం ఉంది. లేదంటే టీమ్‌ఇండియాలో అతడి స్థానం కూడా గల్లంతయ్యే పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంది. ప్రస్తుత ఐపీఎల్‌లో వైభవ్ సూర్యవంశీ, ప్రియాంశ్ ఆర్య లాంటి కుర్రాళ్లు రాణిస్తుండడం, శ్రేయస్ అయ్యర్ కెప్టెన్‌గా ఆకట్టుకుంటుండంతో జట్టులో చోటు కోసం తీవ్ర పోటీ ఏర్పడుతుంది. అందుకే 35ఏళ్ల సూర్యను టీ20 జట్టులో కొనసాగించే ఆలోచన మేనేజ్‌మెంట్ చేయదని వాదనలు వినిపిస్తున్నాయి.





# ఐపీఎల్‌లో దుమ్మురేపుతున్న సన్‌రైజర్స్..

ఐపీఎల్ 2026 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు తన అద్భుత ప్రదర్శనతో దూసుకెళ్తూ.. ప్రత్యర్థి జట్లకు చుక్కలు చూపిస్తుంది. వరుసగా 5 విజయాలతో అదరగొట్టింది ఎస్‌ఆర్‌హెచ్ టీమ్. కేవలం మ్యాచ్‌ల్లో విజయాలతోనే కాకుండా.. వ్యక్తిగత అవార్డుల పరంగా కూడా సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఆధిపత్యం చాటుతోంది. ప్రస్తుతం ఆరెంజ్ క్యాప్, పర్పుల్ క్యాప్ రేసుల్లో టాప్‌లో సన్‌రైజర్స్ నిలిచింది. బ్యాటింగ్ విభాగంలో స్టార్ ఓపెనర్ అభిషేక్ శర్మ అద్భుత ఫామ్‌లో కొనసాగుతున్నాడు. ఇప్పటివరకు 9 మ్యాచ్‌ల్లో ఏకంగా 209.35 స్ట్రైక్ రేట్ తో 425 పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్ రేసులో ఫస్ట్ ప్లేస్‌లో నిలిచాడు. ఇందులో ఒక సెంచరీ, మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. తన సూపర్ బ్యాటింగ్‌తో జట్టుకు మంచి ఆరంభాలు అందిస్తున్నాడు. ఇక అభిషేక్ శర్మకు తోడుగా కాటేరమ్మ కొడుకు హెన్రిచ్ క్లాసెన్ కూడా సూపర్ ఫామ్‌తో అదరగొడుతున్నాడు. క్లాసెన్ కూడా 414 పరుగులతో రెండో స్థానంలో కొనసాగుతూ ఉన్నాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇన్నింగ్స్‌లో మిడిల్ ఓవర్లలో జట్టుకు స్థిరత్వాన్ని అందిస్తూ భారీ స్కోర్లను అందిస్తున్నాడు. మరోవైపు బౌలింగ్ విభాగంలో ఇషాన్ మలింగా కళ్లు చెదిరే ప్రదర్శనతో పర్పుల్ క్యాప్ రేస్‌లో మొదటి స్థానానికి దూసుకొచ్చాడు. 9 మ్యాచ్‌ల్లో 15 వికెట్లు తీసి టాప్‌లో నిలిచాడు. అతని బౌలింగ్ సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయాల్లో కీలక పాత్ర పోషిస్తోంది. డెత్ ఓవర్లలో మలింగ వేసే యార్కర్లు, వేరియేషన్స్ ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేస్తున్నాయి. అలాగే బౌలింగ్‌లో ఇషాన్ మలింగా తర్వాత భువనేశ్వర్ కుమార్, జోఫ్రా ఆర్చర్‌లు కూడా వికెట్ల వేటలో దూసుకొస్తున్నారు.



# నా సక్సెస్ సీక్రెట్ ఇదే!

ఐపీఎల్ 2026 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓపెనర్ అభిషేక్ శర్మ పరుగుల సునామీ సృష్టిస్తున్నాడు. ప్రస్తుతం టీ20 ఫార్మాట్‌లో ప్రపంచ నంబర్ వన్ బ్యాటర్‌గా ఉన్న అభిషేక్, తన అద్భుతమైన ఫామ్ వెనుక ఉన్న అసలు కారణాన్ని వెల్లడించాడు. ఆస్ట్రేలియా స్టార్ ఆటగాడు, తన టీమ్ మేట్ ట్రావిస్ హెడ్ ప్రభావం తన బ్యాటింగ్ శైలిపై చాలా ఎక్కువగా ఉందని అభిషేక్ పేర్కొన్నాడు. జియో స్టార్ తో జరిగిన సంభాషణలో అభిషేక్ తన మనసులోని మాటలను పంచుకున్నాడు. హెడ్ తన బ్యాటింగ్ అప్రోచ్ ను ఎలా మార్చాడో, మైదానంలో భయం లేకుండా ఎలా ఆడాలో నేర్పించాడో వివరించాడు. ట్రావిస్ హెడ్ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులోకి రాకముందు నుండే తాను అతని ఆటను గమనిస్తున్నానని, దాదాపు ఏడాదిన్నర కాలంగా అతని బ్యాటింగ్ స్టైల్ తనను ఆకట్టుకుందని అభిషేక్ తెలిపాడు. అతను తన టీమ్ మేట్ అయినప్పుడు తాను చాలా సంతోషించానని, అతనితో డ్రెస్సింగ్ రూమ్ పంచుకోవడం ఒక గొప్ప అనుభవమని వెల్లడించాడు. అతనితో మాట్లాడినప్పుడు మొదట అడిగింది అతని బ్యాటింగ్ మైండ్‌సెట్ గురించేనని, మూడు ఫార్మాట్లలోనూ అతను బౌలర్లపై ఎలా ఆధిపత్యం చెలాయిస్తాడో తెలుసుకోవాలని అనుకున్నానని అభిషేక్ చెప్పాడు. బ్యాటింగ్ విషయంలో ట్రావిస్ హెడ్ చాలా సింపుల్ ప్లాన్ ఫాలో అవుతాడని అభిషేక్ తెలిపాడు. “బంతిని జాగ్రత్తగా గమనించు, మొదటి బంతి నుండే బాదగలనని నీకు అనిపిస్తే ఏమాత్రం ఆలోచించకుండా షాట్ ఆడేయ్ అని హెడ్ నాకు సలహా ఇచ్చాడు. ఐపీఎల్ ప్రాక్టీస్ సెషన్లలో నేను అదే ఫాలో అయ్యాను. ఇప్పుడు నా

# రియాన్ పరాగ్‌కు భారీ షాకిచ్చిన బీసీసీఐ!



రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్ సిగరెట్ వివాదాన్ని బీసీసీఐ తీవ్రంగా పరిగణించింది. అతడి మ్యాచ్ ఫీజులో 25శాతం కోత విధిస్తున్నట్లు పేర్కొంది. అలాగే పరాగ్ ఖాతాలో 1 డీమెరిట్ పాయింట్ కూడా చేర్చినట్లు తెలిపింది. ఈ మేరకు ఐపీఎల్ అడ్వైజరీ కమిటీ అధికారికంగా ఓ ప్రకటన విడుదల చేసింది. పరాగ్ ఐపీఎల్ నిబంధనలు ఉల్లఘించినట్లు ఆ ప్రకటనలో పేర్కొంది.’పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్‌లో ఐపీఎల్ ప్రవర్తనా నియమావళి కోడ్ 2.21ను రియాన్ పరాగ్ ఉల్లంఘించాడు. దీనిని లెవెల్ 1 తప్పిదంగా భావిస్తూ అతడి మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధిస్తూ, 1 డీమెరిట్ పాయింట్ చేర్చుతున్నాం’ అని ఐపీఎల్ అడ్వైజరీ కమిటీ పేర్కొంది. పరాగ్ కూడా తన తప్పును అంగీకరించినట్లు తెలిసింది. అలాగే మ్యాచ్ రిఫరీ అమిత్ శర్మ విధించిన ఫైన్‌ను స్వీకరించాడు. కాగా, ఇటీవల ముల్లాన్‌పుర్ వేదికగా పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రియాన్ పరాగ్ చేసిన పని వివాదాస్పదం అయ్యింది. ఈ మ్యాచ్ సెకండ్ ఇన్నింగ్స్ 16వ ఓవర్లో డ్రెస్సింగ్ రూమ్‌లో కూర్చొని ఉన్న పరాగ్ ఈ సిగరెట్ (ఎలక్ట్రిక్ సిగరెట్) తాగుతూ కనిపించాడు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీనిపై పెద్ద దుమారమే రేగింది. డ్రెస్సింగ్ రూమ్‌లో అలాంటి పనులు చేయడంపై నెటిజన్లు సైతం పరాగ్‌పై మండిపడ్డారు. ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్న బోర్డు ఈ మేరకు చర్యలు చేపట్టింది.

అయితే భారత్‌లో ఈ సిగరెట్ల వాడకంపై నిషేధం ఉంది. వీటిని కేంద్ర ప్రభుత్వం 2019లోనే బ్యాన్ చేసింది. ఎలక్ట్రిక్ సిగరెట్లు, ఆ పరికరాల ఉత్పత్తి, అమ్మకం, కొనుగోలు, వాడకాన్ని ప్రభుత్వం పూర్తిగా నిషేధించింది. దీంతో పరాగ్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. అయితే ఈ నిబంధన ఉల్లంఘిస్తే ఎవరైనా సరే ‘ప్రొహిబిషన్ ఆఫ్ ఎలక్ట్రానిక్ సిగరెట్స్ యాక్ట్ (రాజుజూ) 2019’ ప్రకారం రూ. లక్ష జరిమానాతోపాటు, జైలు శిక్ష కూడా ఎదుర్కోవాల్సి ఉంటుంది.

# తిరుమల శ్రీనివాసుని సన్నిధిలో.. ఘనంగా బెల్లంకొండ శ్రీనివాస్ వివాహం




టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న యువ కథానాయకుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ఒక ఇంటివాడయ్యారు. ఆయన తన కొత్త జీవితంలోకి అడుగుపెట్టారు. కావ్య రెడ్డితో కలిసి ఏడడుగులు వేశారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కొలువైన తిరుమల క్షేత్రంలో బుధవారం రాత్రి వీరి వివాహం అత్యంత వైభవంగా జరిగింది. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో ఈ వేడుకను శాస్త్రోక్తంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ వివాహ మహోత్సవంలో వధూవరులు బెల్లంకొండ శ్రీనివాస్, కావ్య రెడ్డి సంప్రదాయ పట్టు వస్త్రాలలో మెరిసిపోయారు. నూతన దంపతులు చూడముచ్చటగా కనిపించి అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ శుభకార్యానికి తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేకంగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయనతో పాటు రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు రాజకీయ, సినీ రంగ ప్రముఖులు కూడా ఈ వేడుకకు విచ్చేసి కొత్త జంటకు శుభాకాంక్షలు తెలియజేశారు. టాలీవుడ్‌కు చెందిన పలువురు నటీనటులు, నిర్మాతలు, దర్శకులు కూడా ఈ పెళ్లికి హాజరై సందడి చేశారు.

అత్యంత సన్నిహితుల మధ్య జరిగిన ఈ వివాహ వేడుకకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తమ అభిమాన హీరో కొత్త జీవితాన్ని ప్రారంభించడంతో అభిమానులు, నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. కొత్త దంపతులు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తున్నారు.

# మోదుగ ఆకుల గంపతో అనుపమ..

## ‘భోగి‘ నుంచి ఆకట్టుకుంటున్న ఫస్ట్ లుక్!

యంగ్ హీరో శర్వానంద్ కథానాయకుడిగా, మాస్ డైరెక్టర్ సంపత్ నంది దర్శకత్వంలో వస్తున్న భారీ యాక్షన్ డ్రామా ‘భోగి‘. ఈ చిత్రం నుంచి తాజాగా హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇందులో ఆమె ‘కందుల సులోచన రాణి‘ అనే పవర్ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. ఈ లుక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో సినీ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది.

విడుదలైన పోస్టర్‌లో అనుపమ పూర్తి గ్రామీణ యువతి అవతారంలో కనిపించారు. కాళ్లకు చెప్పులు లేకుండా మట్టి దారిలో నడుస్తూ, తలపై మోదుగ ఆకులు నింపిన పెద్ద గంపను మోస్తున్నారు. మరో చేతిలో ఆకులు, టిఫిన్ బాక్స్ పట్టుకుని ఉన్నారు. పాతకాలపు లంగావోణి, ఆమె ముఖంలో కనిపిస్తున్న దృఢమైన భావాలు పాత్రలోని తీవ్రతను సూచిస్తున్నాయి. వెనుక మట్టి ఇళ్లు, పశువులతో కూడిన పల్లెటూరి వాతావరణం కనిపిస్తోంది. ఈ చిత్రంలో సులోచన రాణి ప్రకృతితో మమేకమై జీవించే, ఎంతో ధైర్యంగల యువతిగా కనిపించనుందని తెలుస్తోంది. మోదుగ ఆకులతో విస్తరాకులు తయారు చేస్తూ జీవనం సాగించే ఆమె పాత్రలో సహనం, బలం రెండూ ఉట్టిపడతాయని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే శర్వానంద్ పుట్టినరోజు సందర్భంగా ఆయన ‘గంగ‘ అనే పాత్రలో నటిస్తున్నట్లు వెల్లడించిన విషయం తెలిసిందే.

1960ల ప్రారంభంలో తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దుల్లోని ఓ కల్పిత గ్రామంలో జరిగే పీరియడ్ యాక్షన్ డ్రామాగా ‘భోగి‘ తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో డింపుల్ హయతి మరో కథానాయికగా నటిస్తున్నారు. ఇటీవల రాజమహేంద్రవరం, రంపచోడవరం, మారేడుమిల్లి అటవీ ప్రాంతాల్లో భారీ యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణను చిత్రబృందం పూర్తి చేసింది. తదుపరి షెడ్యూల్ మే మొదటి వారం నుంచి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ప్రారంభం కానుంది.

భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి కిషోర్ కుమార్ అరోకియా సినిమాటోగ్రఫీ, కిరణ్ కుమార్ మన్నె ప్రొడక్షన్ డిజైన్ అందిస్తున్నారు. పాన్-ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాను రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆగస్టు 28న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.






# ప్రశాంతంగా నిద్రపోవడానికి 2062 వరకు ఆగాలేమో

దక్షిణాది చిత్రసీమలో చెక్కుచెదరని అందంతో, తిరుగులేని క్రేజ్‌తో దూసుకుపోతున్న త్రిష ఇన్‌స్టాగ్రామ్ లో పెట్టిన పోస్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఎప్పుడూ గ్లామర్ ఫొటోలు, సినిమా అప్‌డేట్స్ ఇచ్చే త్రిష, ఈసారి తన వ్యక్తిగతమైన ‘నిద్ర‘ గురించి చేసిన వింత లెక్క నెటిజన్లను అటు నవ్విస్తూనే, ఇటు ఆశ్చర్యానికి గురిచేస్తోంది. “ఒక గంట నిద్రను కోల్పోతే, దాని నుండి కోలుకోవడానికి నాకు నాలుగు రోజులు పడుతుంది. ఈ లెక్కన నేను మళ్ళీ ప్రశాంతంగా నిద్రపోవాలంటే 2062 వరకు ఆగాల్సిందేమో“ అంటూ త్రిష చేసిన కామెంట్ వైరల్ అవుతోంది. ఆమె సరదాగా అన్నప్పటికీ, ప్రస్తుతం ఆమె షూటింగ్ షెడ్యూల్స్ ఎంత బిజీగా ఉన్నాయో, ఆమె ఎంతటి పని ఒత్తిడిని ఎదుర్కొంటున్నారో ఈ మాటలు ప్రతిబింబిస్తున్నాయి. త్రిష ప్రస్తుతం తన కెరీర్‌లో అత్యుత్తమ దశలో ఉన్నారు. మెగాస్టార్ చిరంజీవితో భారీ సోషియో ఫాంటసీ మూవీ ‘విశ్వంభర’తో పాటు, తమిళంలో సూర్యతో ‘కరుప్పు’ వంటి క్రేజీ ప్రాజెక్టులతో ఆమె డైరీ ఫుల్ అయిపోయింది. వరుస ప్రయాణాలు, రాత్రింబవళ్లు షూటింగులతో తీరిక లేకుండా గడపడం వల్లే ఆమెకు సరైన విశ్రాంతి దొరకడం లేదని స్పష్టమవుతోంది. సినిమాలతో పాటు తన వ్యక్తిగత జీవితంపై వస్తున్న పుకార్లు, రాజకీయ అరంగేట్రంపై జరుగుతున్న ప్రచారం వంటివి కూడా ఆమెను కొంత ఒత్తిడికి గురిచేస్తుండవచ్చు. అందుకే తనకున్న మానసిక అలసటను ఇలా చమత్కారంగా సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు.



# రణ్‌వీర్ సింగ్ ‘ప్రళయ్‘ ఆగిపోయిందన్న వార్తల్లో నిజం లేదన్న టీమ్

ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి

‘ధురంధర్‘ ఫ్రాంచైజీతో భారీ విజయాన్ని అందుకున్న బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్, దర్శకుడు జై మెహతాతో కలిసి ‘ప్రళయ్‘ అనే పోస్ట్-అపోకలిప్టిక్ థ్రిల్లర్ చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే, ఇటీవల ఈ ప్రాజెక్ట్ ఆగిపోయిందంటూ వార్తలు గుప్పుమన్నాయి. రణ్‌వీర్‌కు, దర్శకుడికి మధ్య సృజనాత్మక విభేదాలు తలెత్తాయని, దాంతో సినిమాను పక్కన పెట్టారని ప్రచారం జరిగింది. ఈ పుకార్లపై చిత్రబృందానికి చెందిన సన్నిహిత వర్గాలు స్పందించాయి. ‘ప్రళయ్‘ ఆగిపోయిందంటూ వస్తున్న వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదని వారు స్పష్టం చేశారు. “ప్రళయ్ సినిమా గురించి వస్తున్న ఊహాగానాలు పూర్తిగా నిరాధారమైనవి. ఈ ప్రాజెక్ట్ షెడ్యూల్ ప్రకారమే ముందుకు సాగుతోంది“ అని తెలిపారు. అంతేకాకుండా, ఈ ఏడాది ఆగస్టు నుంచి సినిమా చిత్రీకరణ ప్రారంభం కానుందని వెల్లడించారు. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయని, స్క్రిప్ట్‌ను రణ్‌వీర్, జై మెహతా ఇప్పటికే ఫైనల్ చేశారని పేర్కొన్నారు.

# లండన్ ప్రేమ కథతో ఆనంద్ దేవరకొండ ‘ఎపిక్’..

బేబీ’ బ్లాక్ బస్టర్ తర్వాత ఆనంద్ దేవరకొండ, వైష్ణవీ చైతన్య జంటగా నటిస్తున్న చిత్రం ‘ఎపిక్ – ఫస్ట్ సెమిస్టర్’. ‘ౘ90ం: ఏ మిడిల్ క్లాస్ బయోపిక్’ వెబ్ సిరీస్‌తో ప్రేక్షకులను మెప్పించిన ఆదిత్య హాసన్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీ టీజర్ బుధవారం విడుదలై ఆసక్తిని రేకెత్తిస్తోంది. ‘ౘ90ం’ సిరీస్‌లో మెప్పించిన ఆదిత్య పాత్ర చుట్టూనే ఈ సినిమా కథ తిరుగుతుంది. మధ్యతరగతి కుటుంబంలో పెరిగిన ఆ యువకుడు ఇంటి సభ్యుల ఒత్తిడితో పైచదువుల కోసం యూకే వెళతాడు. అక్కడ వైష్ణవీ చైతన్యతో ప్రేమలో పడితే ఎలాంటి పరిణామాలు ఎదురయ్యాయనేది ఈ టీజర్‌లో చూపించారు. ఆనంద్ దేవరకొండ తన సహజ సిద్ధమైన నటనతో మధ్యతరగతి యువకుడిగా ఒదిగిపోయారు. పక్కా లోకల్ అబ్బాయి ఫారిన్ వెళితే పడే ఇబ్బందులను కామెడీగా చూపిస్తూనే, మరోవైపు ఎమోషనల్ లవ్ ట్రాక్‌ను కూడా ఆదిత్య హాసన్ టచ్ చేసినట్లు టీజర్‌ను బట్టి తెలుస్తోంది. యూకే నేపథ్యంలోని విజువల్స్ చాలా కలర్‌ఫుల్‌గా ఉన్నాయి. ఆనంద్, వైష్ణవి మధ్య కెమిస్ట్రీ మరోసారి వర్కవుట్ అయ్యేలా కనిపిస్తోంది. ఫస్ట్ సెమిస్టర్ అని టైటిల్‌లో ఉండటంతో ఇది యూత్, స్టూడెంట్స్ ఆడియన్స్‌ను టార్గెట్ చేసినట్లు స్పష్టమవుతోంది.




# అందరినీ అలరించే సినిమా

డిఫరెంట్ ఎంటర్‌టైనర్స్ చేస్తున్న తరుణ్ భాస్కర్... రైటర్-, డైరెక్టర్ కశ్యప్ శ్రీనివాస్‌తో కలిసి ’గాయపడ్డ సింహం’తో అలరించబోతున్నారు. ఈ చిత్రంలో హీరో శ్రీవిష్ణు స్పెషల్ రోల్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని పవన్ సాదినేని సమర్పణలో, కళ్యాణ చక్రవర్తి మంథిన, భాను కిరణ్ ప్రతాప, విజయ్ కృష్ణ లింగమనేని, ఉమేష్ బన్సల్ సప్తస్వ మీడియా వర్క్, పిఓవి స్టోరీస్, జీ స్టూడియోస్ బ్యానర్ల పై నిర్మించారు. ఫరియా అబ్దుల్లా, మానస చౌదరి కథానాయికలుగా నటించారు. జేడి చక్రవర్తి కీలక పాత్ర పోషించారు. ‘గాయపడ్డ సింహం’ విడుదలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్‌గా ప్రీ రిలీజ్ వీసా స్టాంపింగ్ ఈవెంట్ నిర్వహించారు.



ఈ ఈవెంట్‌లో హీరో శ్రీ విష్ణు మాట్లాడుతూ “డైరెక్టర్ కశ్యప్‌కి ప్రత్యేకమైన కామెడీ టైమింగ్ ఉంది. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది”అని అన్నారు. డైరెక్టర్ కశ్యప్ శ్రీనివాస్ మాట్లాడుతూ “జేడీ, తరుణ్ ఇచ్చిన సపోర్ట్‌ను ఎప్పటికీ మర్చిపోలేను. శ్రీ విష్ణు ఈ సినిమాలో భాగం కావడం మా అదృష్టంగా భావిస్తున్నాను. అందరినీ అలరించే సినిమా ఇది”అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారా రోహిత్, జేడీ చక్రవర్తి, ఫారియా అబ్దుల్లా, మానస చౌదరి, పవన్ సాదినేని, స్వీకర్ అగస్తి, శ్రీరామ్ ఆదిత్య, సాయి మార్తాండ, హుస్సేన్ షా కిరణ్, హసిత్ గోలి, సందీప్ రాజ్, సందీప్, భాను కిరణ్, దివ్య పాల్గొన్నారు.